## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హాందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్‌కు ఆరోగ్యవంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను నమకూర్చుగాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాకా! *(ఆమీన్)*

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِکْ لَنَا فِیْ عُمُرِہٖ وَاَمْرِہٖ


بِسْمِ اللّٰہِ الرَّحْمٰنِ الرَّحِیْمِ　نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ　وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْد

وَلَقَدْ نَصَرَکُمُ اللّٰہُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadr.in

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి: **10**
సంచిక : **40**
వార్షిక చందా 600/-రూ॥

**02 అక్టోబర్ 2025 క్రీ, శ.　02 ఇఖా 1404 హి, శ.**
**09 రబీఉస్సాని 1447 హి,ఖ.**


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَلَا تَاْکُلُوْٓا اَمْوَالَکُمْ بَیْنَکُمْ بِالْبَاطِلِ
وَتُدْلُوْا بِھَآ اِلَی الْحُکَّامِ لِتَاْکُلُوْا فَرِیْقًا مِّنْ
اَمْوَالِ النَّاسِ بِالْاِثْمِ وَاَنْتُمْ تَعْلَمُوْنَ

**అనువాదం:** మీ సంపాదననే మోసముతో, అబద్ధములాడి మీలో మీరు ఎదుర్కొని కబళించవలదు. తెలిసి తెలిసి ఇతరుల సంపదలో నుండి కొంత ధనములోని కొంత భాగము తినుటకు మీ దుష్కృత్యములను దాచుటకు అధికారులకు లంచము ఇవ్వవలదు.

**(బఖరహ్:189)**

**దేవుని అనుగ్రహము మరియు అతని వరముల ఆధారముగా ఆ ఇమాం మహ్దిని నేనే అని నేను నిస్సందే హముగా తెల్పుచున్నాను. ......కావున ఆ న్యాయ మూర్తిని నేనే. నేను ఆధ్యాత్మిక పరంగా శిలువను ఖండించి, భేదాభిప్రాయాలను దూరం చేయుటకు పంపబడ్డాను.**

## హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:

నేటి కాలంలో ఇమాం మహ్దిగా అల్లాహ్ తాలా ఎవరిని ప్రకటించాడు, మరియు సాధారణ ముసల్మానులు, ఆరాధకులు, సత్య స్వప్నములు తిలకించువారు, సువార్త వాణులు పొందువారు ఈ కాలంలో ఎవరిని అనుసరించాలి. కావున దేవుని అనుగ్రహము మరియు అతని వరముల ఆధారముగా ఆ ఇమాం మహ్దిని నేనే అని నేను నిస్సందే హముగా తెల్పుచున్నాను. అందుకు తగిన చిహ్నములు, అర్హతలను అల్లాహ్ తాలా నాలో ఏకం చేశాడు. ఈ శతాబ్దపు ప్రారంభములో అతడు నన్ను అవతరింపజేసెను. ఈ శతాబ్దపులోని 15 సంత్సరాలు కూడ గడిచిపోయాయి. నేను అవతరించిన సమయంలో ఇస్లాం సిద్ధాంతాలన్ని భేదాభిప్రాయాలతో నిండిపోయాయి. ఏ సిద్ధాంతం కూడ విభేదించకుండ లేదు. అదే విధముగా మసీహ్ అలైహిస్సలాం అవతరణను గూర్చి తప్పుడు అభిప్రాయాలు వ్యాపించాయి. ఆ అభిమతంలో కూడ ఎన్ని భేదాభిప్రాయాలు ఏర్పడ్డాయనగా, కొందరు మసీహ్ సజీవంగా ఉన్నడని విశ్వసించగా, మరి కొందరు అతడు మరణించాడని విశ్వసించసాగిరి. కొందరు శరీరంతో అవతరించునని నమ్మకం పెంచుకోగా, మరి కొందరు ప్రతి రూపంలో అవతరించెదరని నమ్మడం ప్రారంభించిరి. కొందరు వారిని తూర్పు దేశాలలో అవతరించెదరని ఎదురు చూస్తుండగా, మరి కొందరు మక్కాలో మరి కొందరు బైఅతుల్ ముఖద్దస్‌లో వారిని దింపుటకు ప్రయత్నించసాగిరి. కొందరు ఇస్లాం సైన్యంతో అవతరించునని, మరి కొందరు భారతదేశంలో అవతరించునని ఎదురు చూడసాగిరి. ఈ వివిధ అభిప్రాయాలు, వివిధ అభిమతాలే సరైన తీర్మాణం చేయు ఒక న్యాయమూర్తిని కోరుకుంటున్నాయి. కావున ఆ న్యాయ మూర్తిని నేనే. నేను ఆధ్యాత్మిక పరంగా శిలువను ఖండించి, భేదాభిప్రాయాలను దూరం చేయుటకు పంపబడ్డాను.

**(జరూరతుల్ ఇమాం, రూహాని ఖజాయిన్ 13, పుట 495)**

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

■ హజ్రత్ అబూహురైరహ రజియల్లాహ్ అన్‌హు ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి అప్పులో ఉన్న వ్యక్తి జనాజను తీసుక వచ్చినప్పుడు హుజూర్ (స) ఇతని అప్పు తీర్చుటకు ఏమైన సంపదను వదిలి వెళ్ళాడా? అని ప్రశ్నించేవారు. ఒకవేళ ప్రజలు అవును అని సమాధానం ఇచ్చినచో హుజూర్ (స) జనాజ నమాజ్ చదువించే వారు. లేనిచో ముసల్మానులతో మీరే మీ మిత్రుని జనాజను చదువించండి అని అనేవారు. అల్లాహ్ తాలా హుజూర్ (స) విజయాలను ప్రసాధించిన తరువాత హుజూర్ (స) ఇలా తెలిపారు. నేను ముసల్మానులకు వారి (బంధువుల కంటే చాలా దగ్గరి వాడిని. కావున విశ్వాసులలో ఎవరైన అప్పులో ఉండి మృతి చెందినచో ఆ అప్పును చెల్లించుట నా బాధ్యత అని తెలిపారు.

**అల్లాహ్ తాలా వారి వారసులలో తప్పకుండా ఏకేశ్వరున్ని ఆరాధించేవారిని , అతనికి మరేవరిని సాటిగా చేయనివారిని జన్మింపజేయును.**

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన మత ప్రచారాలన్నింటిలో తఆఇఫ్ ప్రచారం మరవలేనిది. మక్కా నుండి 40 మైళ్ళ దూరంలో గల త ఆఇఫ్ పట్టణములో ఒక స్వతంత్రము పొందిన సేవకుడు జైద్ తో పాటు వెళ్లిరి. అక్కడ ఇతర గ్రామ పెద్దలతో పాటు, సఖీఫా వర్గానికి చెందిన ముగ్గురు కుల పెద్దలు కూడ గలరు. వారితో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి అమ్మమ్మ వైపు నుండి బంధుత్వం కూడ గలదు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి ఇస్లాం ధర్మ ప్రచారం చేసిరి. ఆ తరువాత మక్కాలోని ఖురైష్ వర్గీయుల వ్యతిరేకతను గూర్చి వివరించి సహాయమును కోరిరి. ఇది విన్న తరువాత వారిలో ఒక పెద్ద ఇలా అనెను. “ ఒకవేళ నిన్ను దేవుడే సందేశహరునిగా పంపినచో అతడు ఖాబా గృహ చాదర్‌ను చింపుతున్నాడా?, ” రెండవ వ్యక్తి ఇలా అనెను. “ సందేశహరునిగా పంపడానికి దేవునికి నీవు తప్ప మరెవ్వరు దొరకలేదా?,” మూడవ వ్యక్తి ఇట్లనెను. “ దేవుని సాక్షిగా చెప్పుతున్నాను. నేనునీతో మాట్లాడడానికి కూడ ఇష్టపడడం లేదు.” (ఇబ్నే హష్షాం) ఆపై ఈ నగరం నుండి వెంటనే వెళ్లి పొమ్ము! అని హెచ్చరించిరి. కేవలం హెచ్చరించడమే కాకుండా కొందరు బానిసలను, తిరుగుబోతు కుర్రకారును వారి (స)ని దూషించుటకు, వారిని వెళ్ళగొట్టుటకు నియమించిరి. వారి అరుపులకు ఒక గుంపు ప్రోగుకాగా, వారు దారికి ఇరువైపుల నిలబడి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంపై రాళ్ళు రువ్వసాగిరి. హజ్రత్ జైద్ (ర) ఢాలులా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు నిలబడి వారి(స)ని రాళ్ళ దాడి నుండి కాపాడుటకు ప్రయత్నించిరి. కాని వారు ఒక్కరే ఎలా కాపాడగలరు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మడిమెలు రక్తం కారడం ప్రారంభించాయి. వారి(స) బూట్లు రక్తంతో నిండిపోయినవి. హజ్రత్ జైద్ (ర) కూడ చాలా గాయాలు అయినాయి. వీరివురు మక్కాలోని ఇద్దరు నాయకులు ఉత్బా మరియు షోఅబా ల ద్రాక్ష తోటలో చేరునంత వరకు వారు వెంబడించిరి.

మొత్తానికి తఆఇఫ్ ప్రయాణం మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎంతో బాధకర ధినముగా మారింది. హజ్రత్ ఆయిషా (ర) ఒకసారి నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను ఒహద్ రోజు కన్న మిక్కిలి బాధాకరమైన రోజు ఏదైన ఉందా? అని ప్రశ్నించిరి. (ఒహద్ యుద్ధంలో వారి (స) రెండు దంతాలు విరిగిపోయాయి, వారి ముఖానికి గాయం కూడ అయింది). అందుకు హుజూర్ (స) ఇలా సమాధానం ఇచ్చిరి: ఆయిషా! నేను మీ జాతి ప్రజలతో చాలా బాధలను అనుభవించాను. కాన్ని అన్నింటికన్న ఎక్కువ బాధను తఆఇఫ్ నగర ప్రయాణ సమయంలో అనుభవి ంచాను. ఆ సమయంలో నేను దు:ఖముతో తల వంచుకొని నడుచుకుంటూ వచ్చాను. ఒక మబ్బు తెప్ప నాకు నీడనిస్తూ నా వెంట వచ్చింది. అప్పుడు పర్వతాల దేవదూతలు నన్ను పిలిచిరి. నాకు సలాం చేసిన తరువాత ఇలా అనిరి. నేను పర్వత దేవదూతను. నన్ను నీ దేవుడు నీ వైపు పంపెను. తద్వారా నీ ఆదేశానుసారం నేను నడుచుకొందును. ఓ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం! ఈ రెండు పర్వత శ్రేణీల మధ్య ఉన్న ఆ లోయ ప్రజలపై ఈ పర్వతాలను పడవేయడం నీకు సమ్మేతమేనా?. అని ప్రశ్నించెను. అందుకు నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్దు వద్దు అని అడ్డుకొనిరి. అలా చేయుకుము. అల్లాహ్ తాలా వారి వారసులలో తప్పకుండా ఏకేశ్వరున్ని ఆరాధించేవారిని , అతనికి మరేవరిని సాటిగా చేయనివారిని జన్మింపజేయుననే నమ్మకం నాకు గలదు. (బుఖారి)


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

**ఖైబర్ యుద్ధ ప్రస్తావన తర్వాత మరికొన్ని కథనాలు ప్రస్తావన కొనసాగుతున్నది. వాటిలో ఒకటి తైమా ప్రజల సయోధ్యకు చెందినది. మదీనా నుండి సిరియాకు వెళ్లే మార్గంలో తైమా అనే ఒక ప్రసిద్ధ పట్టణం గలదు. ఇది మదీనా నుండి దాదాపు 400 కిలోమీటర్ల దూరంలో ఉంది.**

---

ప్రవక్త (స) నమాజ్ చదివించిన తరువాత ఇలా అన్నారు: "ఎవరైతే నమాజ్ చేయడం మర్చిపోతారో, వారు గుర్తుకు వచ్చిన వెంటనే నమాజ్ చేయాలి, ఎందుకంటే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తనను జ్ఞాపకం చేయదానికి నమాజ్ చెయమని చెప్పారు.

---

ఖైబర్‌లో విజయం ముస్లింలకు అనుకూలంగా అనేక సానుకూల ఫలితాలను ఇచ్చింది. ఒక ప్రధాన ఫలితం ఏమిటంటే, అరబ్‌లో చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి అనేక తెగలు, ప్రత్యేకించి ఇస్లాం మరియు ముస్లింలకు వ్యతిరేకంగా రహస్యంగా కుట్రలు పన్నిన తెగలు భయపడటం ప్రారంభించాయి. వారిలో కొందరు శాంతిని ప్రతిపాదించారు, మరికొందరు విధేయతను ప్రదర్శించడంలోనే తమ సౌఖ్యం ఉందని భావించారు. ఈ విధంగా, ముస్లింల రాజకీయ ప్రభావ స్థితి కూడ పెరిగింది.

---

ఈ యుద్ధానికి గల ఒక కారణం ఏమిటంటే, నజ్ద్ ప్రాంతంలోని కొంతమంది వ్యక్తులు అప్పుడప్పుడు దొంగతనం మరియు దోపిడీకి పాల్పడుతుండేవారు. తద్వారా ప్రయాణికులకు ఇబ్బంది కలిగేది. అంతేగాకా ఈ ప్రజలు ఒకే చోట నివాసం ఉండరు, కాబట్టి వారిని నియంత్రించడం చాలా కష్టతరమయ్యేది. కాబట్టి, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిపై చర్య తీసుకోవాలని నిర్ణయించుకున్నారు.

---

ఖౌఫ్ నమాజ్‌ను గూర్చి మొదటిసారి ఎప్పుడు ఆదేశం వెల్లడైంది అనే దానిపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. జాతుర్రిఖా యుద్ధంలో ఈ నమాజ్‌ను మొదట చదవడం జరిగిందని మెజారిటీ పండితులు అంగీకరిస్తున్నారు, అయితే వారు ఖచ్చితమైన సంవత్సరంపై విభేదిస్తున్నారు

---

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై ఖడ్గము ఎత్తిన మరొక సంఘటన నమోదు చేయబడింది. ఆ కథనములో దుసూర్ అనే వ్యక్తి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై దాడి చేయుటకు ప్రయత్నించినట్లు గలదు. కొంతమంది పండితులు ఈ రెండు ఘటనలు ఒకటే అని అభిప్రాయపడ్డారు, మరికొందరు అవి వేర్వేరు సంఘటనలని పేర్కొన్నారు.

---

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఇటువంటి అద్భుతాల గురించి, హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా పేర్కొన్నారు: "ఒక నిర్దిష్ట స్థాయిలో దైవిక సహవాసంలో, ఒక మానవుడు కొన్నిసార్లు వారి సామర్థ్యానికి మించిన శక్తిని దైవిక రూపంలో కొంత రూపంతో కూడిన శక్తిని ప్రదర్శించగలడు. బదర్ యుద్ధంలో, మన నాయకుడు మరియు గురువు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం అవిశ్వాసుల వైపు ఒక పడికెడు గులకరాళ్ళను విసిరారు, దుఆతో పాటు కాదు, కానీ తన స్వంత ఆధ్యాత్మిక శక్తితో. ఆ గులకరాళ్ళు దైవిక శక్తిని పొంది అసాధారణ ప్రభావాన్ని చూపాయి.

---

ఈ విధంగా, ప్రవక్త (స) తన వ్యక్తిగత శక్తితో అనేక ఇతర అద్భుతాలు చేశారు. వాటి వెనుక దాగి ఉన్న దైవిక శక్తి పనిచేసింది. అల్లాహుమ్మా సల్లిఆలా ముహమ్మదిన్ వ్వ ఆలే ముహమ్మదిన్ వ్వ బారిక్ వ సల్లిమ్ ఇన్నక హమీదుమ్మజీద్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 11 ఏప్రిల్ 2025, ( 11 షహాదత్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

ఖైబర్ యుద్ధ ప్రస్తావన తర్వాత మరికొన్ని కథనాలు ప్రస్తావన కొనసాగుతున్నది. వాటిలో ఒకటి తైమా ప్రజల సయోధ్యకు చెందినది. మదీనా నుండి సిరియాకు వెళ్లే మార్గంలో తైమా అనే ఒక ప్రసిద్ధ పట్టణం గలదు. ఇది మదీనా నుండి దాదాపు 400 కిలోమీటర్ల దూరంలో ఉంది.

**(షరఅ జర్కాని, సంపుటి 3, పేజి 303, దారుల్‌కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

తైమాలోని యూద సమాజంకు ఖైబర్, ఫిదక్ మరియు ఖురా లోయ పరిస్థితుల గురించి తెలిసిన్నప్పుడు, వారు ముస్లింలపై ఎలాంటి తిరుగుబాటు చర్యలకు పాల్పడకుండా, స్వయంగా ఒక బృందాన్ని పంపి ఒప్పందాన్ని కోరుకున్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అట్టి ఒప్పందాన్ని అంగీకరించారు. పైగా వారు అన్ని రకాల సదుపాయాలతో వారి ప్రాంతంలో ఉండటానికి వారికి అనుమతినిచ్చారు.

**(అల్-బిదాయహ్ వ-న్నిహాయహ్, వాల్యూమ్. 6, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్, పేజీ. 352) (ఘుజ్వత్-ఓ-సరయ', పేజీ. 388, ఫరీదియా పబ్లిషర్స్, సహివాల్)**

ఈ సందర్భంలోనే ఫజర్ నమాజ్ దాని నిర్ణీత సమయం కంటే ఆలస్యంగా చదివిన సంఘటన కూడా నమోదు చేయబడింది. ఖైబర్ యుద్ధం నుండి దైవ ప్రవక్త తిరిగి వస్తున్న తరుణంలో ప్రవక్త (స) రాత్రంతా ప్రయాణించారు. ఈ క్రమంలో ప్రవక్త (స) అలసిపోయినప్పుడు, వారు (స) మదీనా సమీపంలో శిబిరం ఏర్పాటు చేసి విశ్రాంతి తీసుకున్నారు. ఆ సమయంలో బిలాల్‌తో "ఈ రాత్రి మా నమాజ్ సమయాన్ని కాపాడుము. " అని అన్నారు. అంటే, నమాజ్ కోసం మమ్ము మేల్కొలుపుము. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు సహచరులు నిద్రపోయారు. తనను తాను మేల్కువతో ఉండటానికి హజ్రత్ బిలాల్ రజి రాత్రిపూట తనకు వీలైనన్ని నవాఫిల్ నమాజ్ చదివారు. ఫజర్ సమయం ఆసన్నమవుతున్న సమయంలో, హజ్రత్ బిలాల్ రజి తూర్పు దిక్కు వైపు తిరిగి తన ఒంటెకు ఆనుకొని కూర్చున్నారు. అయితే, తన ఒంటెకు ఆనుకొని కూర్చున్నందున బిలాల్ రజికు కూడ నిద్రపట్టింది. ఫలితముగా వారు నిద్రపోయారు. కాబట్టి, ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం మేల్కొనలేదు, బిలాల్ రజి మేల్కొనలేదు. సహచరులలో కూడ ఎవరూ సూర్యకాంతి కిరణాలు వారిపై పడే వరకు మేల్కొనలేదు. వారిలో మొదట ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మేల్కొన్నారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఆందోళన చెంది ఇలా అన్నారు: "ఓ బిలాల్!" హజ్రత్ బిలాల్ రజి ఇలా సమాధానమిచ్చారు: "ఓ అల్లాహ్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం! మీ కోసం నా తల్లిదండ్రులు అర్పితం కాను. మిమ్ము మేల్కొనకుండా చేసిన ఆ దైవమే, నన్ను కూడ మేల్కొనకుండా చేశాడు. ఆ తరువాత, ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం అక్కడి నుండి బయలుదేరమని ఆదేశించారు. ఈ విధంగా, వారు తమ సవారీపై కొద్ది దూరం ప్రయాణించారు. ఆ తరువాత, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక చోట శిబిరం ఏర్పాటు చేసి, అక్కడ వజూ చేసి, బిలాల్ రజిను ఆదేశించగా, వారు రజి ఇఖామా ఇచ్చారు. ఆతరువాత, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఫజర్ నమాజ్ చదివించారు. ప్రవక్త (స) ముందుగా శిబిరం ఏర్పాటు చేసి, విశ్రాంతి తీసుకున్న చోట నమాజ్ చదివించలేదు. కొద్ది దూరం ప్రయాణించి, ఆ తరువాత సామూహికంగా నమాజ్‌ను చదివించారు. ప్రవక్త (స) నమాజ్ చదివించిన తరువాత ఇలా అన్నారు: "ఎవరైతే నమాజ్ చేయడం మర్చిపోతారో, వారు గుర్తుకు వచ్చిన

వెంటనే నమాజ్ చేయాలి, ఎందుకంటే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తనను జ్ఞాపకం చేయడానికి నమాజ్ చెయమని చెప్పారు." **(సహీ ముస్లిం, కితాబుల్-మసాజిద్ వ మవాజి'ఇస్-సలాత్, బాబ్ ఖజా'ఇస్-సలాత్.. హదీసులు 680) (సుబులుల్-హుదా, వాల్యూమ్. 5, దారుల్ కుతుబుల్-ఇల్మియా, బీరుట్, పేజీ. 149)**

ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా ఫజర్ నమాజ్‌ను దాని నిర్ణీత సమయం కంటే ఆలస్యంగా చదివిన సంఘటనను ఎన్నో యుద్ధ ప్రయాణాల ప్రస్తావనలో పేర్కొనడం జరిగింది. కొందరు దీనిని తబూక్ యుద్ధం కు సంబంధించినదని, మరికొందరు హుదైబియా ఒప్పంద సమయంనకు సంబంధించినదని పేర్కొన్నారు.

**(తారిఖుల్-ఖామిస్, వాల్యూమ్. 3, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరుట్, పేజీ. 437) (లు'లు'అల్-మక్నున్, వాల్యూమ్3, లి లిల్-నష్ర్ వతౌజీ పేజీ. 477)**

బహుశా కథకుడు జ్ఞాపకశక్తిని కోల్పోయి ఉండవచ్చును. మరొక యుద్ధానికి సంబంధించిన ఘటనతో దీనిని ప్రస్తావించి ఉండవచ్చు లేదా ఈ సంఘటన ఇలా ఒకటి కంటే ఎక్కువసార్లు జరిగి ఉండవచ్చు. ఏదేమైనా, అల్లాహ్‌కు బాగా తెలుసు.

మదీనాకు తిరిగి వెళ్ళేటప్పుడు, సహచరులు బిగ్గరగా తక్బీర్ పఠించసాగారు. దీని గురించి, హజ్రత్ అబూ మూసా అషరీ రజి ఇలా తెలిపారు. మదీనాకు తిరిగి వస్తున్న సమయంలో ప్రజలు ఒక లోయకు చేరుకున్నారు. అక్కడ వారు బిగ్గరగా తక్బీర్‌ను పఠించసాగారు. అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్ లా ఇలాహ ఇల్లల్లాహు "అల్లాహ్ గొప్పవాడు, అల్లాహ్ గొప్పవాడు, అల్లాహ్ తప్ప వేరే దేవుడు లేడు" . అప్పుడు ప్రవక్త (స) వారితో ఇలా అన్నారు, "మీ స్వరాలను తగ్గించుకోండి. మీరు చెవిటి వాడిని గాని లేదా చుట్టు ప్రక్కల లేనివాడిని గాని పిలవడం లేదు. అల్లాహ్ ఆలకించు వాడు మరియు అన్నిచోట్ల ఉండువాడు. అందుకే మితమైన స్వరాలతో పఠించండి. మీరు ఎంతో సూక్ష్మముగా వినే, చాలా దగ్గరగా మరియు మీతో ఉండే వ్యక్తిని పిలుస్తున్నారు." కథకుడు ఇలా తెలిపాడు. "నేను పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వెనుక స్వారీ చేస్తున్నన్నాను. ప్రవక్త (స) నా పఠనాన్ని విన్నారు. నేను **లా హౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్** అని పఠిస్తున్నాను. నేను **లా హౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్** ను పఠిస్తున్నప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నా పఠనాన్ని విని నాతో ఇలా అన్నారు. 'ఓ అబ్దుల్లా బిన్ ఖైస్!' అందుకు నేను 'ఓ అల్లాహ్ ప్రవక్తా! నేను ఇక్కడే ఉన్నాను' అని సమాధానం ఇచ్చాను." అబూ మూసా అషారీ రజికు అబ్దుల్లా బిన్ ఖైస్ అనే పేరు కూడ ఉండవచ్చును. వారు రజి ఇలా అన్నారు. 'ఓ అల్లాహ్ ప్రవక్తా సల్లల్లాహు అలైహి వసల్లం! నేను ఇక్కడే ఉన్నాను'. అప్పుడు ప్రవక్త (స) 'స్వర్గ సంపదలలో ఒకటైన సంపదను అనగా ఒక వాక్యం గురించి నేను నీకు చెప్పనా?' అని అడిగారు. అందుకు నేను ఇలా జవాబిచ్చాను, 'ఖచ్చితంగా, ఓ అల్లాహ్ ప్రవక్తా సల్లల్లాహు అలైహి వసల్లం! నా తల్లిదండ్రులు మీ కోసం అర్పించబడుదురు గాకా!. తప్పకుండా నాకు చెప్పండి.' అప్పుడు ప్రవక్త (స) **లా హౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్** అని పఠించి ఇలా అన్నారు. మానవునిలో చెడు నుండి కాపాడుకొను శక్తి గాని, సత్కార్యములను నిర్వహించే శక్తి గాని లేదు. కాని అల్లాహ్ సౌభాగ్యముతో ఇవి సాధ్యమవుతాయి.

**(సహీ బుఖారీ, కితాబుల్ మఘాజీ, బాబ్ ఘజ్వా ఖైబర్, హదీస్ 4205)**

ఈ విధంగా, ప్రవక్త (స) ఇటు వైపు శ్రద్ధను కనబర్చేలా చేశారు. ఇలా అన్నారు. నీవు ఆ కలిమాను పఠిస్తున్నావు. నిజానికి ఆ కలిమా చాలా ఉన్నతమైనది. పైగా ఇది సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు దగ్గరగా చేర్చుతుంది." మొత్తానికి మదీనా వైపు ప్రయాణం కొనసాగింది. ముహర్రం, హిజ్రి 7వ సం॥ లో మదీనా నుండి బయలు దేరిన ముస్లిం సైన్యం, అల్లాహ్ అనుగ్రహాలు మరియు విజయాలను పూర్తి స్థాయిలో పొందుతూ సఫర్ నెల చివరి రోజులలో లేదా రబీ ఉల్ -అవ్వల్ ప్రారంభంలో తిరిగి వచ్చింది.

**(ఘజ్వత్-ఓ-సరయ', ఫరీదియ పబ్లిషర్స్, సహివాల్, పేజీ 388)**

ఖైబర్‌లో దైవ ప్రవక్త ఎంతకాలం ఉన్నారు? అనే దానిపై కొంత అభిప్రాయ భేదం ఉంది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్‌లో ఆరు నెలలు ఉన్నారని, ఆ సమయంలో, ప్రవక్త (స) రెండు నమాజ్‌లను కలిపి చేసేవారని హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి తెలిపారు. కాని ఇతర కథనాలలో, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నలభై రోజులే అక్కడ ఉన్నారని చెప్పబడింది. **(సుబులుల్-హుదా, వాల్యూమ్. 5, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, పేజీ. 156)** చాలా కథనాలు తక్కువ సమయం గడిపినట్లు సూచిస్తున్నాయి.

ఖైబర్‌లో విజయం ముస్లింలకు అనుకూలంగా అనేక సానుకూల ఫలితాలను ఇచ్చింది. ఒక ప్రధాన ఫలితం ఏమిటంటే, అరబ్‌లో చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి అనేక తెగలు, ప్రత్యేకించి ఇస్లాం మరియు ముస్లింలకు వ్యతిరేకంగా రహస్యంగా కుట్రలు పన్నిన తెగలు భయపడటం ప్రారంభించాయి. వారిలో కొందరు శాంతిని ప్రతిపాదించారు, మరికొందరు విధేయతను ప్రదర్శించడంలోనే తమ సౌఖ్యం ఉందని భావించారు. ఈ విధంగా, ముస్లింల రాజకీయ ప్రభావ స్థితి కూడ పెరిగింది. ఖైబర్‌లో విజయం యొక్క మరొక ఫలితం ఏమిటంటే, అరేబియా ద్వీపకల్పంలో యూదుల శక్తి సుమారుగా అంతరించిపోయినట్లయింది. మదీనా మరియు ఖైబర్‌లోని యూదులను ఆ ప్రాంతంలో చాలా కాలంగా ఆర్థిక మరియు సైనిక బలానికి చిహ్నంగా భావించేవారు. వారు ఇస్లాం పట్ల చాలా ద్వేషం మరియు శత్రుత్వంను కల్గియుండేవారు. ముస్లింలపై జరిగిన దాదాపు ప్రతి పెద్ద దాడిలో శత్రువులకు ఈ యూదులు పరోక్షముగా మద్దతు ఇచ్చేవారు.

మూడవ ప్రధాన ప్రభావం మదీనా ముస్లింల ఆర్థిక పరిస్థితి చాలా అనుకూలంగా మారింది. ఖైబర్ విజయం తర్వాతే తాము కడుపు నిండా తినగలిగామని హజ్రత్ ఆయిషా రజి, హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమర్ రజి మరియు ఇతర సహచరులు కూడ తెలియజేశారు. అంతకు ముందు, వారు కడుపు నిండా తినలేక పోయేవారు. ఖైబర్ విజయం తర్వాత, ముస్లింలకు తగినంత ఆహారం మరియు సంపద లభించడంతో, గతంలో మక్కా నుండి పేదరికం మరియు కష్టాల్లో వలస వచ్చినప్పుడు అన్సారులు ముహాజిర్ సోదరులకు బహుమతిగా ఇచ్చిన అన్ని భూములను మరియు వాటాలను ముహాజిర్లు తిరిగి అన్సార్ సోదరులకు ఇచ్చారు. దీనికి సంబంధించి హజ్రత్ అనస్ రజి కు చెందిన చాలా ఆసక్తికరమైన కథనం ఉంది, ఇందులో దీని గురించి అన్ని వివరాలు ఉన్నాయి. వారు రజి ఇలా తెలిపారు.. ముహాజిర్లు మక్కా నుండి మదీనాకు వచ్చినప్పుడు, వారి వద్ద ఏమీ లేకుండెను. మదీనాలోని అన్సార్‌లు వ్యవసాయం మరియు పశువులను కల్గియున్నవారు. కాబట్టి వారు ప్రతి సంవత్సరం తమ వ్యవసాయ దిగుబడిలో సగం ముహాజిరీన్‌లకు పంపిణీ చేయాలని నిర్ణయించుకున్నారు. హజ్రత్ అనస్ రజి తల్లి తన పండ్లతో కూడిన ఖర్జూర తోటను దైవ ప్రవక్త (స) కు బహుమతిగా ఇవ్వగా, వారు (స) దానిని హజ్రత్ ఉమ్-ఎ-ఐమన్ రజి కు బహుమతిగా ఇచ్చారు. హుజూర్ (స) దానిని తన కోసం ఉంచుకోలేదు, దానిని ఆమెకు ఇచ్చారు. కాబట్టి ఇప్పుడు - ఖైబర్ నుండి తిరిగి వస్తున్నప్పుడు - ముహాజిరీన్లు తమ అన్సార్ సోదరులకు ప్రతిదీ తిరిగి ఇస్తుండగా, దైవ ప్రవక్త (స) కూడా ఖర్జూర తోటను హజ్రత్ అనస్ రజి తల్లికి తిరిగి ఇచ్చారు. హజ్రత్ అనస్ రజి ఇలా తెలియజేశారు. "ఈ తోట మాకు తిరిగి ఇవ్వబడిందని నేను హజ్రత్ ఉమ్-ఎ-ఐమన్ రజికు తెలియజేసినప్పుడు, ఆమె, 'నేను దానిని తిరిగి ఇచ్చే ప్రసక్తియే లేదు, ఎందుకంటే ఇది అల్లాహ్ ప్రవక్త (స) నాకు బహుమతిగా ఇచ్చారు. " అని అన్నది. బహుశా ఆమెకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఉన్న విపరీతమైన అభిమానం వల్ల లేదా హుజూర్ (స) ఇచ్చిన బహుమతిని ఆమె తిరిగి ఇవ్వడానికి నిరాకరించింది. కారణం ఏమైనప్పటికీ - ఆమె దానిని తిరిగి ఇవ్వడానికి నిరాకరించింది. హజ్రత్ అనస్ రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం సన్నిదికి చేరుకొని మొత్తం విషయాన్ని ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లంకు తెలియజేసినప్పుడు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం హజ్రత్ ఉమ్-ఎ-ఐమన్ రజితో ఆ తోటను తిరిగి ఇవ్వమని మరియు దానికి బదులుగా ఆమెకు ఇతర తోటను ఇస్తానని చెప్పారు, అయినా కూడ ఆమె తిరస్కరించ సాగించింది, "మీరు దీనిని నాకు తొలినాళ్లలో ఇచ్చారు మరియు ఇది నిజంగా ఆశీర్వదించబడింది" కావున నేను ఇవ్వలేను అని అన్నది. చివరికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఆమెకు 10 రెట్ల చెట్లు కల్గిన తోటను ఇచ్చే ప్రతిపాదనకు ఆమె అంగీకరించింది.

**(సహీహ్-బుఖారీ, కితాబుల్-హిబా వ ఫజ్లుహా...బాబ్ ఫజల్ అల్-మనీహా,హదీత్ 2630) (సహీహ్ ముస్లిం, కితాబుల్-జిహాద్ వస్సీర్, బాబ్ రద్దుల్-ముహాజిరిన్ ఇలల్ అన్సార్...హదీత్ 1771) (సుబులుల్-హుదా, వాల్యూమ్5, దారుల్-కుతుబుల్ ఇల్మియా, బీరుట్, పేజీ. 151)**

చరిత్రలో జాతురిఖా యుద్ధంను గూర్చి కూడ నమోదు చేయబడింది. దీనిని మహారిబ్, బాను సఅలిబా మరియు బాను అన్మార్ అనే పేర్లతో కూడ పిలుస్తారు, ఎందుకంటే ఇవి దీనిని ప్రేరేపించిన తెగల పేర్లు. ఈ యుద్ధంలో అనేక వింతైన మరియు అద్భుతమైన దృశ్యాలు కనిపించినందున, ఈ యాత్రను అజీబ్ యుద్ధం అని కూడ పిలుస్తారు. ఈ యుద్ధానికి "జాత్ అల్-రికా" అనే పేరు రావడానికి మరొక కారణం ఏమిటంటే, ఆ ప్రాంతంలో జాత్ అల్-రికా అనే చెట్టు లేదా పర్వతం ఉండేది.

**(సీరతుల్ హలబియా, వాల్యూం. 2, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరూట్, పేజి. 366) (వఖ్దీ, కితాబుల్ -మఘాజీ, వాల్యూం. 1, దారుల్ కుతుబుల్ - ఇల్మియా, బీరూట్, పేజి. 333)**

దీనికి జాత్ అల్-రిఖా అని పేరు పెట్టడానికి మరో కారణంను గూర్చి హజ్రత్ అబూ ముసా అల్-అషరీ రజి ఇలా వివరించారు. సహచరుల వద్ద సవారీలు చాలా తక్కువగా ఉన్నాయి. ఆరుగురు వ్యక్తులు ఒకే ఒక సవారీ ఉండేది. అలాంటి వారిలో వీరు కూడ ఒకరు. ఆ సవారీపై వారు వంతులవారీగా దానిపై

స్వారీ చేసేవారు. కఠినమైన భూభాగంపై నడవడం వల్ల, సహచరుల పాదాలకు గాయాలయ్యాయి మరియు వారు పాత, చిరిగిన దుస్తులను వారి పాదాలకు చుట్టుకుని ముందుకు సాగేవారు. ఈ యుద్ధంలో అబూ ముసా అల్-అషరీ రజి పాదాలు కూడా గాయపడ్డాయి. నిజానికి, అతని పాదాలు మాత్రమే కాదు, అతని గోళ్ల వరకు కూడ గాయాలు అయినాయి. అతని గోళ్లు రాలిపోయాయి. వస్త్రపు పట్టీలను "రిఖా" అని పిలుస్తారు కాబట్టి, ఈ యుద్ధానికి జాతుర్రిఖా అని పేరు వచ్చింది. **(సహీ-బుఖారీ, కితాబుల్-మఘాజీ, బాబ్ ఘజ్వతీ జాతిర్రిఖా', హదీస్ 4128)**

ఏదేమైనా, ఈ యుద్ధం అనేక పేర్లతో పిలువబడుతుంది. ఈ యుద్ధం జరిగిన ప్రాంతం యొక్క భూభాగం వేర్వేరు రంగుల్లో ఉందని మరొక చోటనమోదు చేయబడింది. మరి కొందరు గుర్రాలు వివిధ రంగులలో ఉన్నాయని రాశారు, మరికొందరు జెండాలలో ముడులు వేయబడ్డాయని లేదా జెండాలు కట్టబడ్డాయని పేర్కొన్నారు, అందుకే దీనికి ఆ పేరు వచ్చింది. మరికొందరు ఈ అంశాలన్నీ సమిష్టిగా ఉండటం వల్ల దీనికి ఆ పేరు వచ్చిందని పేర్కొన్నారు.

**(సీరతుల్-హలాబియా, వాల్యూమ్. 2, దారుల్ కుతుబుల్-ఇల్మియా, బీరుట్, పేజీ. 371) ( షరఅ జర్కాని, వాల్యూమ్. 2, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, పేజీ. 525) (షరఅ-జుర్కానీ అలా మౌహా, వాల్యూమ్. 1, దారుల్ అహ్యా అత్తరాసుల్ అరబి, బీరుట్, పేజీ. 542)**

ఈ యుద్ధానికి సలాతుల్-ఖౌఫ్ అనే పేరు కూడ ఉన్నది. ఎందుకంటే ఈ యుద్ధంలో భయంతో చేసే నమాజ్ కూడ చేయబడింది. **(షరఅ జుర్కాని, సంపుటి 2, పేజి 521, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

ఈ యుద్ధం ఎప్పుడు జరిగిందనే దానిపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. చరిత్ర మరియు జీవిత రచనల ప్రకారం, ఈ యుద్ధం హిజ్రత్ తర్వాత నాల్గవ లేదా ఐదవ సంవత్సరంలో జరిగినట్లు పేర్కొనబడింది. ఇబ్న్ హిషామ్, ఇబ్న్ ఇషాక్ కథనాల ప్రకారంగా చూసినచో, ఈ జాతుర్రిఖా యుద్ధం హిజ్రత్ యొక్క నాల్గవ సంవత్సరంలో, బాను నాజిర్ పై దండయాత్ర జరిగిన మూడు నెలల తర్వాత జరిగిందని పేర్కొన్నారు. అయితే, ఇబ్న్ సాద్ మాత్రం ఈ యుద్ధం హిజ్రి ఐదవ సంవత్సరంలో జరిగిందని అభిప్రాయపడుతున్నాడు.

**(సిరత్ ఇబ్న్ హిషామ్, దారుల్ కుతుబుల్ -ఇల్మియా, బీరుట్, పేజీలు 614) ( అత్తభాతుల్-కుబ్రా, వాల్యూమ్. 2, దారుల్ కుతుబుల్ -ఇల్మియా, బీరుట్, పేజీలు 46-47)**

ఇమామ్ బుఖారీ, ఒక బలమైన సాక్ష్యాన్ని ప్రవేశపెట్టుతూ, ఈ యుద్ధం హిజ్రి ఏడవ సంవత్సరం, ఖైబర్ విజయం తర్వాత జరిగినట్లు అని పేర్కొన్నారు. ఈ తేదీకి ఆధారం ఈ యుద్ధంలో హజ్రత్ అబూ మూసా అష్రీ రజి కూడ పాల్గొన్నారు. హజ్రత్ అబూ ముసా అస్రీ రజి ఖైబర్ విజయం తర్వాత మాత్రమే ఇస్లాంను స్వీకరించారు కాబట్టి, జాతుర్రిఖా యుద్ధం హిజ్రి ఏడవ సంవత్సరం లో జరిగిందని చెప్పడం మరింత ఆమోదయోగ్యంగా ఉంది. **(సహీ-బుఖారీ, కితాబ్ అల్-మఘాజీ, బాబ్ ఘజ్వతీ జాతు-రిఖా')**

హజ్రత్ సాహిబ్జాదా మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి సీరత్ ఖాతమున్నబియ్యీన్ చివరిలో తమ గ్రంథపు మిగిలిన ఆంశాల కోసం తయారు చేసిన జాబితాలో కూడ ఈ జాతుర్రిఖా యుద్ధాన్ని ఖైబర్ యుద్ధం తరువాత హిజ్రి 7వ సంవత్సరపు ఘటనలలో పొందుపర్చారు.

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి పేజి 838)**

ఈ యుద్ధానికి గల ఒక కారణం ఏమిటంటే, నజ్ద్ ప్రాంతంలోని కొంతమంది వ్యక్తులు అప్పుడప్పుడు దొంగతనం మరియు దోపిడీకి పాల్పడుతుండేవారు. తద్వారా ప్రయాణికులకు ఇబ్బంది కలిగేది. అంతేగాకా ఈ ప్రజలు ఒకే చోట నివాసం ఉండరు, కాబట్టి వారిని నియంత్రించడం చాలా కష్టతరమయ్యేది. కాబట్టి, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిపై చర్య తీసుకోవాలని నిర్ణయించుకున్నారు.

**(సిరాత్ ఎన్సైక్లోపీడియా, వాల్యూమ్. 8, దారుస్సలాం, పేజీ. 468)**

ఈ యుద్ధానికి పేర్కొనబడిన మరొక కారణంను ఇలా పొందుపర్చడం జరిగింది. ఒక వ్యక్తి వ్యాపారం కోసం వస్తువులతో మదీనాకు వచ్చాడు. మదీనా ప్రజలకు తన వస్తువులను అమ్మిన తర్వాత, బను అన్మార్ మరియు బను సఅలబా తెగలు ముస్లింలకు వ్యతిరేకంగా సైన్యాన్ని సేకరిస్తున్నారు, కాని ముస్లింలు ఈ ప్రమాదాన్ని గుర్తించలేక పోతున్నారని అతడు ముస్లింలను హెచ్చరించాడు. ఈ వార్త అందిన వెంటనే, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా వ్యవహారాలను పర్యవేక్షించడానికి తమ ప్రతినిధిని నియమించి, ప్రయాణానికి సన్నాహాలు ప్రారంభించారు. హజ్రత్ అబూ జర్ గిఫ్ఫారీ రజిను తన ప్రతినిధిగా నియమించారని ఇబ్న్ ఇషాక్ నమోదు చేశారు. అయితే ఇబ్న్ సాద్ మరియు ఇబ్న్ హిషామ్ హజ్రత్ ఉత్మాన్ బిన్ అఫ్ఫాన్ రజికు ఈ బాధ్యత అప్పగించారని పేర్కొన్నారు.

**(షరఅ జుర్కాని, వాల్యూమ్. 2, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, పేజీలు. 527-528) (సుబులుల్ -హుదా వర్రిషాద్, వాల్యూమ్. 5, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, పేజీ. 175)**

మొత్తానికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఈ ప్రయాణానికి బయలుదేరారు. ఈ యుద్ధ పరిస్థితులు మరియు సంఘటనలను గూర్చిన మరిన్ని వివరాలు ఇలా ఉన్నాయి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం మదీనా నుండి నాలుగు వందల మంది సహచరులతో, మరొక కథనములో 700 లేదా 800ల మంది అనుచరులతో పాటు బయలుదేరి, షుఖ్రా అనే లోయ ప్రాంతానికి చేరుకున్నారని ప్రస్తావించబడింది. ఈ షుఖ్రా ప్రాంతం మదీనాకు రెండు రోజుల దూరంలో ఉన్నది. అక్కడ ఒక రోజు మకాం వేసిన తర్వాత, వివిధ బృంధాలను వేర్వేరు దిశల్లో పంపారు. రాత్రి సమయానికి, అన్ని బృంధాలు తిరిగి వచ్చాయి, వారు ఎటువంటి శత్రువును చూడలేదని, శత్రువులు తమ జాడలను చెరిపివేశారని నివేదించారు. ఆ తరువాత, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన సహచరులతో కలిసి మదీనా నుండి దాదాపు అరవై రెండు మైళ్ల దూరంలో ఉన్న నఖ్ల్ చేరుకునే వరకు ముందుకు సాగారు. శత్రు తెగల నివాసాలకు చేరుకున్నప్పుడు, వారికి పురుషులు కనిపించలేదు – మహిళలు మాత్రమే మిగిలి ఉన్నారు. ఈ మహిళలను అదుపులోకి తీసుకున్నారు, అయితే కొంతమంది చరిత్రకారులు అరెస్టుల గురించి ప్రస్తావించలేదు. పురుషులు పర్వత శిఖరాలకు పారిపోయి దూరం నుండి దృశ్యాలను చూశారు.

**(సుబులుల్-హుదా వర్రిషాద్, వాల్యూమ్. 5, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, పేజీ. 175) (సిరాత్ ఎన్సైక్లోపీడియా, వాల్యూమ్. 8, దారుస్సలాం పేజీ. 474)**

పురుషులు పారిపోయారు. అక్కడ మహిళలు మాత్రమే ఉన్నారు. కొంతమంది ప్రకారం, వారు బందీలుగా తీసుకెళ్లబడ్డారు, మరికొందరు వారు బందీలుగా తీసుకెళ్లబడలేదని అభిప్రాయపడ్డారు. అయితే, వారు బందీలుగా తీసుకోబడలేదని ఎక్కువ మంది అభిప్రాయపడ్డారు. హజ్రత్ జాబిర్ (రజి) ఇలా తెలిపారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నఖ్ల్ అనే ప్రదేశం నుండి జాతుర్రిఖా ప్రాంతానికి వెళ్ళారు. అక్కడ ఘత్ఫాన్‌కు చెందిన ప్రజలు తారస పడ్డారు. కాని ఎలాంటి యుద్ధం జరుగలేదు. కాని ఎదురెదురుగా ఉండడం వలన దాడి జరుగవచ్చునని భావించారు. అంతేగాకా శత్రువు ఎప్పుడైన అకస్మత్తుగా దాడి చేయవచ్చునని భావించారు. ఆ సమయంలో, శత్రువులు దాడి చేయగలరనే ముప్పు ఉండేది.ఆ క్రమంలోనే నమాజ్ సమయం వచ్చింది. అందువలన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సలాతుల్-ఖౌఫ్ నమాజ్ చదివించారు.

**(సహీ-బుఖారీ, కితాబుల్-మఘాజీ, బాబ్ ఘజ్వతీ జాతుర్రిఖా', హదీత్ 4127)**

ఈ నమాజ్‌లో సగం మంది ప్రవక్త (స) వెనుక నమాజ్ యొక్క మొదటి రకాత్‌లో అనగా అర్ధభాగంలో పాల్గొంటారు. ఆ తరువాత వారు వెనక్కి వెళ్లిపోతారు. అప్పుడు మిగిలిన సగం మంది ప్రవక్త (స) వెనుక నమాజ్ యొక్క రెండవ రకాత్‌లో అనగా అర్ధభాగంలో పాల్గొంటారు. అలా వారందరు ప్రవక్త (స)తో నమాజ్ చదువుతారు. ఈ నమాజ్‌ను గూర్చి పవిత్ర ఖురాన్‌లో సూరహ్ అన్నిసాలో ప్రస్తావించబడింది, ఆందోళన కరమైన పరిస్థితులలో ఎలా నమాజ్ చేయాలో ఇందులో తెలియజేయడం జరిగింది. తద్వారా శత్రువులు దాడి చేయకుండా ఎదుర్కొనవచ్చును. హజ్రత్ జాబిర్ రజిను ఆధారం చేసుకోని ఇమామ్ బైహఖీ ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జుహర్ నమాజ్ చదివించారు. అవిశ్వాసులు, ముస్లింలపై దాడి చేయడానికి ఒక ప్రణాళికను రూపొందించుకున్నారు. ఈ క్రమంలోనే వారు ఇలా సంభాషించుకున్నారు. మీరు వారిని వదిలివేయండి. కొంత సమయం తరువాత వారు నమాజ్ చేస్తారు. నమాజ్‌ను వారు తమ కుమారుల కంటే ఎక్కువ ప్రియమైనదిగా భావిస్తారు. (అప్పుడు దాడి చేయవచ్చును). అంతలోనే హజ్రత్ జిబ్రాయిల్ (అ)దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి శత్రువుల కుట్ర గురించి తెలియజేస్తాడు. ఒక నమాజ్‌లో వదిలి వేశారు. కాని తరువాత నమాజ్‌లో వారు దాడి చేయాలనుకుంటున్నారు. మొత్తానికి ఇది వారి కథనం. సుబాలుల్ హుదాలో గలదు. శత్రువుల కుట్రపూరిత ప్రణాళిక గురించి జిబ్రాయిల్ (అ) ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లంకు తెలియజేసినాడు. కాబట్టి, అసర్ నమాజ్ సమయంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖౌఫ్ నమాజ్ చదివించారు. హుజూర్ (స) అప్పుడే మొదటిసారిగా ఖౌఫ్ నమాజ్ చదివించారని ఇబ్నే సఅద్ పేర్కొన్నాడు.

**(సుబాలుల్-హుదా వర్రిషాద్, వాల్యూమ్. 5, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, పేజీ. 175)**

సహీ–బుఖారీ వ్యాఖ్యాత, అనగా బుఖారి విశ్లేషకులు అల్లామా బదరొద్దీన్ అయినీ గారు ఇలా పేర్కొన్నారు. ఖౌఫ్ నమాజ్‌ను గూర్చి మొదటిసారి ఎప్పుడు ఆదేశం వెల్లడైంది అనే దానిపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. జాతుర్రిఖా యుద్ధంలో ఈ నమాజ్‌ను మొదట చదవడం జరిగిందని మెజారిటీ పండితులు అంగీకరిస్తున్నారు, అయితే వారు ఖచ్చితమైన సంవత్సరంపై విభేదిస్తున్నారు – కొందరు నాల్గవ సంవత్సరం, మరికొందరు హిజ్రి ఐదవ, ఆరవ లేదా ఏడవ సంవత్సరం అని కూడ సూచిస్తున్నారు. ఒక అభిప్రాయం ప్రకారం, షవ్వాల్ 4 హిజ్రిలో జరిగిన బదరుల్–మౌద్ యుద్ధానికి ముందు కూడా ఈ నమాజ్‌ను చదివినట్లు పేర్కొనడం జరిగింది.

**(ఉమ్దాతుల్ ఖారి, వాల్యూమ్. 6, దారుల్ అహ్యా ఉత్తరాసుల్ అరబీ, బీరుట్, పేజీ. 376) ( ఫత్ ఉల్–బారి, వాల్యూమ్. 5, ఖదీమిమి కుతుబ్ ఖానా, పేజీలు. 348–349)**

ఈ సందర్భంగా, సహచరులపై దాడి చేయడానికి ప్రయత్నించిన ఒక వ్యక్తి గురించి ప్రస్తావించబడింది. ఒక రాత్రి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఒక ప్రదేశంలో మకాం వేశారు. ఆ సమయంలో చాలా బలమైన గాలులు వీచాయి. ఈ రాత్రి సమయంలో ఎవరు కాపలాగా ఉంటారు? అని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన సహచరులను అడిగారు. అందుకు హజ్రత్ అబ్బాద్ బిన్ బిషర్ రజి మరియు హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ రజి రాత్రికి కాపలాగా ఉండటానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ఆ తరువాత, వారిద్దరూ లోయ పైన కూర్చున్నారు. హజ్రత్ అబ్బాద్ బిన్ బిషర్ రజి హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ రజి తో ఇలా అన్నాడు, "రాత్రి మొదటి భాగం వరకు నేను కాపలాగా ఉంటాను, మీరు నిద్రపోవచ్చు. రాత్రి చివరి భాగంలో మీరు కాపలాగా ఉండవచ్చు, నేను కూడా నిద్రపోతాను." అందువల్ల, హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ రజి నిద్రపోయాడు, మరియు హజ్రత్ అబ్బాద్ బిన్ బిషర్ రజి నమాజ్ చేయడం కోసం నిలబడ్డారు. ఏది ఏమైనప్పటికి వారు నమాజ్ చేస్తున్నట్లుగా ప్రస్తావించబడింది. ఆ సమయంలో శత్రువులలో ఒక వ్యక్తి వారిని చూశాడు. అతను పర్వత మార్గంపై హజ్రత్ అబ్బాద్ బిన్ బిషర్ రజి నీడను చూశాడు మరియు కదలికను చూశాడు. ముస్లింలలో ఎవరో కాపలాగా నిలబడి ఉన్నారని అతను భావించాడు. అతడు శత్రువు అని భావించి, అతనిపై బాణం వేశాడు. ఆ బాణం హజ్రత్ అబ్బాద్ బిన్ బిషర్ రజి శరీరంలోకి దిగింది. హజ్రత్ అబ్బాద్ బిన్ బిషర్ రజి నమాజ్ చదువుతున్నారు. కావున నమాజ్‌లోనే ఉన్నారు. వారు బాణాన్ని తీసి దూరంగా విసిరారు, కాని నమాజ్‌ను విరమించలేదు. నమాజ్‌ను చదువుతూనే ఉన్నారు. కేవలం అతను బాణాన్ని తీసి దూరంగా విసిరారు. ఆ వ్యక్తి మరొక బాణాన్ని ప్రయోగించాడు, ఇది కూడా హజ్రత్ అబ్బాద్ బిన్ బిషర్ రజికు గ్రుచ్చుకున్నది. ఆయన దీన్ని కూడా బయటకు తీశారు. తరువాత శత్రువు మూడవ బాణంను ప్రయోగించాడు. అప్పటికే హజ్రత్ అబ్బాద్ బిన్ బిషర్ రజి చాలా రక్తం కోల్పోయారు. మొత్తానికి వారు తన ప్రార్థనను పూర్తి చేసి, హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ రజిను మేల్కొలిపారు. (బాణాలు వేసిన వ్యక్తి) అక్కడ మరొక వ్యక్తి ఉండడాన్ని చూసి, అక్కడి నుండి పారిపోయాడు. హజ్రత్ అబ్బాద్ బిన్ బిషర్ రజి గాయపడిన దృశ్యంను చూసిన హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ రజి "మీరు నన్ను ఇంతకు ముందు ఎందుకు మేల్కొల్పలేదు?" అని అడిగారు. అందుకు వారు "నేను నామాజ్‌లో సూరా అల్–కహఫ్‌ను పఠించడం ప్రారంభించాను మరియు నేను పారాయణను తగ్గించాలనుకోలేదు." అని సమాధానం ఇచ్చారు.

**(సీరతుల్ హలబియ్యా, వాల్యూమ్. 2, దారుల్ కుతుబుల్ –ఇల్మియా, బీరుట్, పేజీలు. 368–369) (సీరతున్న బవియ్యా, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, పేజీలు. 617–618)**

వారికి సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌తో అసాధారణమైన అనుబంధం, విధేయత మరియు నిజాయితీ వంటివి ముడిపడి ఉన్నాయి. ప్రార్థనల పట్ల వారికి ఉత్సాహం ఉంది. అందుకే గాయం పట్ల ఎటువంటి ఆందోళన చెందలేదు. కొన్ని కథనాలలో హజ్రత్ అమ్మర్ బిన్ యాసిర్ రజి కూడా బాణంతో గాయపడ్డారని చెప్పబడింది.

**(సుబూలుల్–హుదా వర్రిషాద్, వాల్యూమ్. 5, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, పేజీ. 180)**

మొత్తానికి 15 రోజుల ఈ యుద్ధ ప్రయత్నం తర్వాత, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం క్షేమముగా మదీనాకు తిరిగి వచ్చారు. ముస్లిం సైన్యం సురక్షితంగా తిరిగి వచ్చిందనే శుభవార్తను ప్రజలకు తెలియజేయడానికి హుజూర్ (స) జుఆల్ బిన్ సురాఖాను మదీనాకు పంపారు. **(సీరతుల్ –హలాబియా, వాల్యూమ్. 2, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, పేజీ. 370)**

హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లా రజి ఇలా వివరించారు: "మదీనా నుండి మూడు మైళ్ల దూరంలో ఉన్న సిరర్ ప్రాంతానికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చేరుకున్నప్పుడు, కొన్ని ఒంటెలను వధించమని ఆదేశించారు. అక్కడ ఒక రోజు మొత్తం ఉన్నారు. ముస్లింలు కూడ ప్రవక్త (స)తో పాటు అక్కడే ఉన్నారు. రాత్రి అయినప్పుడు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాలోకి ప్రవేశించారు మరియు మేము కూడ ప్రవక్త (స)తో కలిసి ప్రవేశించాము.

**(సుబూలుల్–హుదా వర్రిషాద్, వాల్యూమ్. 5, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, పేజీ. 180) (అత్తభ్ఖాతుల్–కుబ్రా, వాల్యూమ్. 2, దారుల్ కుతుబుల్ఇల్మియా, బీరుట్, పేజీ. 47)**

ఈ యుద్ధంలో కొన్ని అద్భుతాలు జరిగాయి. ముందుగా చెప్పినట్లుగా ఈ యుద్ధాన్ని అద్భుతాల యుద్ధంగా కూడ పిలుస్తారు. ఒక ప్రత్యర్థి తన కత్తిని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మెడపై పెట్టిన ఒక ప్రసిద్ధ సంఘటన ఉంది. హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజి ఇలా తెలిపారు. వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం తో కలిసి నజ్ద్ వైపు ఒక యుద్ధంలో పాల్గొన్నారు. మధ్యాహ్న సమయానికి అందరు ముళ్ళ పొదలతో దట్టంగా ఉన్నటు వంటి ఒక లోయ వద్దకు చేరుకున్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడే బస చేశారు. అది మధ్యాహ్న సమయం కావున విశ్రాంతి తీసుకోవడం కోసం ప్రజలు కూడ చెట్ల నీడను వెదుకుతూ చెల్లాచెదురుగా ఉన్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి ఒక చెట్టు క్రింద విశ్రాంతి తీసుకోసాగారు. ఆ సమయంలో ప్రవక్త (స) తన ఖడ్గాన్ని ఆ చెట్టుకు వేలాడదీశారు. హజ్రత్ జాబిర్ రజి ఇలా తెలిపారు. మేము కొంత సమయం పడుకున్నాము. కానీ కొద్దిసేపటి తర్వాత, ప్రవక్త (స) వారిని పిలుస్తున్న స్వరం విని వారు మేల్కొన్నారు. వారు ప్రవక్త (స) వద్దకు వెళ్ళినప్పుడు, ప్రవక్త (స) పక్కన ఒక ఆటవికుడు కూర్చోని ఉండడం కనిపించింది. ప్రవక్త (స) ఇలా అన్నారు, "నేను నిద్రపోతున్నప్పుడు ఈ వ్యక్తి నా ఖడ్గాన్ని పట్టుకున్నాడు. నేను మేల్కొన్నప్పుడు, అతడు దానిని నా మెడపై పెట్టి, 'ఇప్పుడు నా నుండి నిన్ను ఎవరు రక్షిస్తారు?' అని అడిగాడు. నేను, 'అల్లాహ్' అని జవాబిచ్చాను. ఇది విన్న ఆ వ్యక్తి ఆ ఖడ్గాన్ని తిరిగి దాని ఒరలో పెట్టాడు. మరియు ఇతనే నీ ముందు కూర్చున్న వ్యక్తి." ప్రవక్త (స) అతనికి ఎటువంటి శిక్షను విధించలేదు.

**(సహీ–బుఖారీ, కితాబుల్ మఘాజీ, బాబ్ ఘజ్వతీ జాతిర్రి–రిఖా', హదీత్ 4135)( సహీ–బుఖారీ, కితాబుల్ –జిహాద్ వస్సియార్, బాబ్ తఫ్ఫర్రుఖీన్నాసి అనిల్ ఇమామ్.... హదీత్ 2913)**

ఈ వ్యక్తి పేరు ఘుర్రస్ బిన్ హారిస్ అని ప్రస్తావించబడింది. కొందరు అతన్ని ఘువ్రాక్ అని పేర్కొన్నారు, మరికొందరు అతని పేరును ఘువైరిస్ అని పేర్కొన్నారు. **(సహీ–బుఖారీ, కితాబుల్ మఘాజీ, బాబ్ ఘజ్వతీ జాతిర్రికా', హదీసులు 4136) (సీరతుల్ హలాబియా, వాల్యూమ్. 2, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, పేజీ. 369) (షరఅ –జుర్కానీ, వాల్యూమ్. 2, దారుల్ కుతుబుల్ –ఇల్మియా, బీరుట్, పేజీ. 532)**

కొంత మంది అతని గురించి, అతడు ఇస్లాంను స్వీకరించాడని, మరి కొందరు అతడు ఇస్లాంను స్వీకరించలేదని పేర్కొన్నారు. ఆఁ చివరికి అతడు ఇకపై ఎన్నడు కూడ ప్రవక్త (స)కు వ్యతిరేకముగా పోరాటం చేయను అని ప్రవక్త (స)తో వాగ్దానం చేశాడని అందరు పేర్కొన్నారు. **(సీరతుల్–హలాబియా, వాల్యూమ్. 2, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, పేజీ. 369)(షరఅ–జుర్కానీ, వాల్యూమ్. 2, దారుల్ కుతుబుల్ –ఇల్మియా, బీరుట్, పేజీ. 530)**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై ఖడ్గము ఎత్తిన మరొక సంఘటన నమోదు చేయబడింది. ఆ కథనములో దుసూర్ అనే వ్యక్తి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై దాడి చేయుటకు ప్రయత్నించినట్లు గలదు. కొంతమంది పండితులు ఈ రెండు ఘటనలు ఒకటే అని అభిప్రాయపడ్డారు, మరికొందరు అవి వేర్వేరు సంఘటనలని పేర్కొన్నారు. **(సీరతుల్ హలాబియా, వాల్యూమ్. 2, దార్ అల్–కుతుబుల్ –ఇల్మియా, బీరుట్, పేజీ. 369)**

దుసూర్ దాడికి సంబంధించిన సంఘటన హిజ్రి 3వ సంవత్సరం తర్వాత జీ అమర్ యుద్ధం లేదా బాను ఘత్ఫాన్ యుద్ధం నుండి తిరిగి వస్తున్నప్పుడు జరిగిందని చెబుతారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక చెట్టు క్రింద ఒంటరిగా విశ్రాంతి తీసుకుంటున్నట్లు గమనించిన అవిశ్వాసులు, ధైర్యసాహసాలకు పేరుగాంచిన తమ నాయకుడు దుసూర్ వద్దకు వెళ్లి, "ఇప్పుడు మీకు అవకాశం వచ్చింది. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటరిగా పడుకుని ఉన్నాడు. ఈ పనిని చూసుకోవడం ఇప్పుడు మీ పని" అని అన్నారు. మరొక కథనంలో ఇలా గలదు. స్వయముగా దుసూర్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటరిగా విశ్రాంతి తీసుకోవడాన్ని చూసి, తనలో తాను ఇలా అనుకున్నాడు. ఒకవేళ ఇప్పుడు కూడ నేను ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్ల)ను చంపకున్నచో ఒకరోజు అల్లాహ్‌యే నన్ను చంపుతాడు. మొత్తానికి అతడు ఇలా ఆలోచిస్తూ ఖడ్గాన్ని చేత పట్టుకొని ముందుకు నడుస్తూ, నేరుగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం

తల భాగం వద్దకు చేరుకోని నిలబడ్డాడు. ఆ తరువాత అతడు ఒక్కసారిగా ప్రవక్త (స)ను ఉద్దేశిస్తూ "ఈ రోజు నా చేతిలో నుండి మిమ్మల్ని ఎవరు రక్షిస్తారో చెప్పు (లేదా అతను అన్నాడు)?" అని అరిచాడు. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో పరిపూర్ణ ప్రశాంతత మరియు సంతృప్తితో,"అల్లాహ్ నన్ను మీ నుండి రక్షిస్తాడు" అని బదులిచ్చారు. దీనితో, దుసూర్ నేలపై పడిపోయాడు మరియు ఖడ్గం అతని చేతిలో నుండి జారిపోయింది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వెంటనే ఆ ఖడ్గాన్ని పట్టుకుని, "ఇప్పుడు చెప్పు – నా నుండి నిన్ను ఎవరు రక్షిస్తారు?" అని అడిగారు. అప్పుడు దూసూర్ ఇలా అన్నాడు: లా... "ఎవరూ లేరు. ఇప్పుడు నన్ను ఎవరూ రక్షించలేరు. అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు మరెవరూ లేరని మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం అల్లాహ్ యొక్క ప్రవక్త నేను సాక్ష్యమిస్తున్నాను." అతను మరల ఇలా అన్నాడు, "దేవుని ప్రమాణం!, నేను ఇకపై ఎప్పటికీ నీకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించను." అని అతడు ప్రతిజ్ఞ చేశాడు. పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం అతనికి ఆ ఖడ్గాన్ని ఇచ్చారు. ఒక కథనంలో, దూసూర్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వైపు తిరిగి, "అల్లాహ్ ప్రమాణం!, దయ చూపడంలో మీరు నాకంటే గొప్పవారు" అని అన్నాడు అని గలదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఇలా సమాధానమిచ్చారు: **అనా అహఖ్ఖు బిజాలిక మిన్క** దయ చూపడంలో నేను నీ కంటే ఎక్కువ హక్కును కల్గియున్నాను. ఆ తరువాత దూసూర్ తన ప్రజల వద్దకు తిరిగి వచ్చాడు. అయితే, అతను పూర్తిగా మారిపోయాడు. అతను తన ప్రజలకు ప్రచారం చేస్తున్నాడు. తనకు ఏమి జరిగిందో మరియు అతను ఎలా పడిపోయాడో వివరించాడు. అతను పడిపోయిన సంఘటనను ఇలా వివరించాడు, "నేను అక్కడ ఒక పొడవైన వ్యక్తిని చూశాను. నేను ఖడ్గాన్ని పట్టుకుని నిలబడి ఉన్నప్పుడు, చాలా పొడవైన వ్యక్తి అక్కడికి వచ్చి నన్ను తోసాడు, దానితో నేను వెనుకాల నా వీపు మీద పడిపోయాను. ఆ సమయంలో, అతడు మనిషి కాదని, దేవదూత అని నేను తెలుసుకున్నాను. . కాబట్టి, ఆ క్షణంలోనే, అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు ఎవరూ లేరని మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ యొక్క ప్రవక్త అని సాక్ష్యమిచ్చాను. అతను ఇలా అన్నాడు, "అల్లాహ్ ప్రమాణం! నేను వారికి వ్యతిరేకముగా ఎప్పటికీ ఎటువంటి చర్యకు పాల్పడను. " ఆ తరువాత, అతను తన ప్రజలను ఇస్లాం వైపు ఆహ్వానించడం ప్రారంభించాడు. మరొక చోట ఈ సంఘటన ఇలా నమోదు చేయబడింది. **(సీరతుల్ హలబియా, సంపుటి 2, పేజి 290–369, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(సుబూలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 4, పేజి 176, సంపుటి 10, పేజి 257–258, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

అదే సందర్భంలో, ఒక పక్షికి సంబంధించిన సంఘటన కూడా జరిగింది. హజ్రత్ జాబిర్ రజి ఇలా వివరిస్తున్నారు, "మేము దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఉన్నాము. సహచరులలో ఒకరు ఒక పక్షి పిల్లతో వచ్చారు, మరియు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతన్ని గమనిస్తున్నారు. పక్షి తల్లి లేదా తండ్రి – వారిలో ఒకరు లేదా తల్లి మరియు తండ్రి ఇద్దరూ (లేదా వారిలో ఒకరు) – తన బిడ్డను తీసుకున్న ఆ సహచరుడి ముందు పడిపోయారు. తల్లి లేదా తండ్రి అయిన పెద్ద పక్షి వచ్చి తన బిడ్డను పట్టుకున్న సహచరుడి ముందు పడిపోయింది. ఆయన ఇలా అంటున్నాడు, "ఈ పక్షి ఎందుకు వచ్చి కూర్చుంటుందోనని ప్రజలు ఆశ్చర్యపోవడం నేను చూశాను (వారు ఆశ్చర్యపోయారు). దైవ ప్రవక్త (స) ఇలా అన్నారు. 'ఈ పక్షి తన బిడ్డ కోసం ఎందుకు వచ్చి తన ప్రాణాన్ని అర్పించిందో చూసి మీరు ఆశ్చర్యపోతున్నారు? మీరు దాని బిడ్డను తీసుకువచ్చారు. కావున అది తన బిడ్డను కాపాడుకోవడానికి తనను తాను సమర్పించుకుంది.' దైవ ప్రవక్త (స) ఇలా అన్నారు, 'అల్లాహ్ ప్రమాణం!, మీ ప్రభువు ఈ పక్షి కంటే మీపై ఎక్కువ దయ చూపుతాడు.'" **(ఇమ్తిఅల్–అస్మా, వాల్యూమ్. 5, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, పేజీ. 275)**

ఏ విధముగానైతే ఈ పక్షి తన బిడ్డపై దయను చూపించడానికి వచ్చిందో అంతకంటే ఎక్కువగా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మీపై దయ చూపిస్తాడు.

ఈ అద్భుతాలలో పిచ్చి పట్టిన పిల్లవాడిని నయం చేయడం గురించి ప్రస్తావించబడిన సంఘటన ఉంది. హజ్రత్ జాబిర్ రజి ఇలా వివరిస్తున్నారు, "మేము దైవ ప్రవక్తతో పాటు జాతుల్–రిక్వా యుద్ధానికి బయలుదేరాము. మార్గమధ్యలో, ఒక ఆటవిక జాతి స్త్రీ తన కొడుకును తీసుకువచ్చి, 'ఓ అల్లాహ్ ప్రవక్త!, ఇతను నా కొడుకు, ఇతనిని సాతాను ఆవహించింది. (అంటే అతనికి పిచ్చి పట్టింది) అని చెప్పింది. దైవ ప్రవక్త ఆ బాలుడి నోరు తెరిచి, నోటిలో తన లాలాజలాన్ని వేశారు. ఆపై , 'ఓ అల్లాహ్ శత్రువు, వెళ్ళిపో, నేను అల్లాహ్ ప్రవక్తను. అని పలికారు. ఇలా వారు దుఆ చేశారు. ఈ పదాలనే మూడుసార్లు పునరావృతం చేశారు. ఆపై ఇలా అన్నారు. ఈ బాలుడిని తీసుకవెళ్ళండి, ఇకపై అతడికి ఎన్నడు ఇలాంటి బాధ కలుగదు. **(ఇమ్తిఅల్–అస్మా, వాల్యూమ్. 5, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, పేజీ. 260)**

మూడు ఉష్ట్రపక్షి గుడ్లను ఆశీర్వదించిన సంఘటన ఒకటి గలదు. హజ్రత్ జాబిర్ రజి ఇలా వర్ణించారు, "జాతుర్రికాహ్ యుద్ధ సమయంలో, ఉర్వా బిన్ జైద్ హరితి ఉష్ట్రపక్షి గుడ్లు పెట్టే ప్రదేశంలో నుండి మూడు గుడ్లను తీసుకువచ్చాడు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. 'ఓ జాబిర్!. గుడ్లు తీసుకొనుము. వాటిని ఉడికించుము. నేను వాటిని ఉడికించి ఒక గిన్నెలో తెచ్చాను. తరువాత నేను కొన్ని రొట్టెల కోసం వెతికాను కానీ ఏమీ దొరకలేదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు సహచరులు రొట్టె లేకుండా గుడ్లు సంతృప్తిగా తినడం ప్రారంభించారు (అంటే, వారు కడుపు నిండా తిన్నారు) మరియు గుడ్లు ప్రారంభంలో ఉన్నట్లే గిన్నెలోనే ఉన్నాయి. అప్పుడు, చాలా మంది సహచరులు కూడ ఆ గిన్నెలో నుండే తిన్నారు, ఆపై మేము ముందుకు సాగాము." **(ఇమ్తిఅల్–అస్మా, వాల్యూమ్. 7, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, పేజీ. 321)**

ఈ సందర్భంగా, ఒంటె తన యజమానిపై ఫిర్యాదు చేసిన సంఘటన గురించి కూడా ప్రస్తావించబడింది. హజ్రత్ జాబిర్ రజి ఇలా తెలిపారు. "మేము జాతుర్రిక్వా యుద్ధం నుండి తిరిగి వస్తున్నాము. మేము హర్రా చేరుకున్నప్పుడు ఒక ఒంటె పరిగెత్తుకుంటూ వచ్చి మాట్లాడటం ప్రారంభించింది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఇలా అన్నారు, 'ఈ ఒంటె ఏమి చెప్పిందో మీకు తెలుసా?". ఈ ఒంటె దాని యజమాని గురించి నాకు ఫిర్యాదు చేస్తోంది. సంవత్సరాలుగా, దాని యజమాని దానిని పనిలో పెట్టుకుంటున్నాడు మరియు ఇప్పుడు అతను దానిని వధించాలని అనుకుంటున్నాడు. ఓ జాబిర్, దాని యజమాని వద్దకు వెళ్లి అతనిని నా వద్దకు తీసుకురండి.'" హజ్రత్ జాబిర్ రజి ఇలా తెలిపారు, "దాని యజమాని ఎవరో నాకు తెలియదని నేను విన్నవించుకున్నాను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, 'ఒంటె దాని యజమాని వద్దకు మిమ్మల్ని నడిపిస్తుంది' అని అన్నారు. " ఒంటెను వెళ్లనివ్వండి. అది దాని యజమానికి వెళ్తుంది. అలా ఆ ఒంటె దాని యజమాని వద్దకు తీసుకువెళ్లింది. హజ్రత్ జాబిర్ రజి ఇలా తెలిపారు, "నేను యజమానిని ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వద్దకు తీసుకువచ్చాను మరియు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటె గురించి అతనితో మాట్లాడారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, 'ఈ ఒంటెను నాకు అమ్మండి' అని అన్నారు. కాబట్టి, యజమాని ఒంటెను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అమ్మేశాడు, ప్రవక్త (స) ఆ ఒంటెను మేయడానికి అడివిలో వదిలేశారు." **(ము'జముల్–ఔసత్, వాల్యూమ్. 9, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరూట్, పేజీ. 54)**

ఈ సందర్భంలో, హజ్రత్ జాబిర్ రజి ఒంటె తప్పిపోయిన సంఘటన కూడా ఉంది. హజ్రత్ జాబిర్ రజి ఇలా వివరిస్తున్నారు, "రాత్రి చీకటిలో, నా ఒంటె తప్పిపోయింది. నేను దైవ ప్రవక్త (స) దగ్గరకు వెళ్ళాను మరియు ఆయన ఏమి జరిగిందని నన్ను అడిగారు. నేను, 'ఓ అల్లాహ్ ప్రవక్త! (స), నా ఒంటె తప్పిపోయింది' అని తెలిపాను. దైవ ప్రవక్త (స) 'మీ ఒంటె ఫలానా చోట ఉంది, వెళ్లి దానిని తీసుకురండి' అని అన్నారు. నేను ఆ దిశలో వెళ్ళాను అయితే, నాకు ఒంటె కనిపించలేదు. నేను తిరిగి వచ్చి అదే విషయాన్ని తెలియజేశాను, దానికి దైవ ప్రవక్త (స) నాకు అదే సమాధానం ఇచ్చారు. అతను మరల ఇలా తెలిపారు. "నేను అక్కడికి తిరిగి వెళ్ళాను, అయితే, నాకు ఒంటె కనిపించలేదు కాబట్టి నేను తిరిగి వచ్చాను. దీని తరువాత, దైవ ప్రవక్త (స) దయతో, 'నాతో రండి' అని అన్నారు. మేము ఒంటెను చేరుకునే వరకు దైవ ప్రవక్త (స) నాతో వచ్చారు. ఆ తరువాత ప్రవక్త (స) ఆ ఒంటెను నాకు అప్పగించాడు." **(సుబూలుల్–హుదా, వాల్యూమ్. 5, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, పేజీ. 177)**

అదే విధముగా అలసిపోయిన ఒంటెకు సంబంధించిన ఒక సంఘటన కూడా ఉంది. ఈ యుద్ధ ఘటనలో హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లా రజి ఇలా వివరిస్తున్నారు: "నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వెంట వెళ్తున్నాను. నా ఒంటె బద్ధకంగా, అలసిపోయి నడుస్తుంది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం నా దగ్గరికి వచ్చి, 'ఓ జాబిర్! ' అని పిలిచారు. అందుకు నేను, 'అవును, ఓ అల్లాహ్ ప్రవక్తా సల్లల్లాహు అలైహి వసల్లం' అని పలికాను. ప్రవక్త (స) 'ఏమిటి విషయం?' అని అడిగారు. అందుకు నేను 'నా ఒంటె నెమ్మదిగా, అలసిపోయి, నడుస్తుంది, నేను వెనుకబడిపోయాను' అని అన్నాను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం తన గుర్రం నుండి దిగి వచ్చి, 'నీ దగ్గర నీళ్ళు ఉన్నాయా?' అని అడిగారు. అందుకు నేను, 'ఉన్నాయి ' అని జవాబిచ్చాను. నేను ప్రవక్త (స)కు ఒక గిన్నె నీళ్ళు తెచ్చి, ఇచ్చాను. ప్రవక్త (స) నీటిలోకి ఊది ఒంటె తలపై, వీపుపై, దాని మూపురంపై చల్లారు. తర్వాత ప్రవక్త (స) ఒక కర్రను అడిగారు. నేను ప్రవక్త (స)కు నా కర్రను ఇచ్చాను (లేదా బహుశా ఆయన ఇలా చెప్పి ఉండవచ్చు) నేను ఒక చెట్టు నుండి ఒక కర్రను కోసి ప్రవక్త (స)కు ఇచ్చాను. (అయినప్పటికీ), ప్రవక్త

(స) ఒంటెను దానితో కొట్టారు. తన కర్రతో మెల్లగా లాగాడు, ఆపై, 'దానిని ఎక్కు' అని ఆదేశించారు. నేను ఒంటెను ఎక్కాను మరియు అది చాలా వేగంగా ప్రయాణించడాన్ని గ్రహించి, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటెను అధిగమించకుండా నా ఒంటెను ఆపవలసి వచ్చింది." అతను ఇలా తెలిపారు. "నేను ప్రవక్త (స)తో ప్రయాణిస్తున్నప్పుడు, దైవ ప్రవక్త (స) నాతో మాట్లాడటం ప్రారంభించి, 'నీకు వివాహం జరిగిందా?' అని అడిగారు. నేను, 'అవును' అని జవాబిచ్చాను. ప్రవక్త (స) 'కన్యతోనా? లేక వితంతువుతోనా?' అని అడిగారు. నేను, 'వితంతువుతో ' అని జవాబిచ్చాను. అప్పుడు ప్రవక్త (స) ' నీవు యువ కన్యను ఎందుకు వివాహం చేసుకోలేదు?' అని అడిగారు. తద్వారా మీరు ఒకరినొకరు సరదాగా ఆనందంగా జీవించేవారు కదా! అని అన్నారు. అందుకు నేను, 'నాకు సోదరీమణులు ఉన్నారు' అని జవాబిచ్చాను." జాబిర్ తండ్రి ఉహుద్ యుద్ధంలో ఏడుగురు కుమార్తెలను విడిచిపెట్టి అమరవీరుడయ్యాడు. జాబిర్ రజి ఇలా అన్నాడు, ""నాకు సోదరీమణులు ఉన్నారు మరియు వారిని ఓదార్చగల, వారికి జడను వెయ్యగల అంటే వారిని జాగ్రత్తగా చూసుకునే స్త్రీని వివాహం చేసుకోవాలని అనుకున్నాను" అని సమాధానం ఇచ్చారు. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. 'మీరు ఇంటికి చేరుకోబోతున్నారు. కావున తెలివిగా మరియు జాగ్రత్తగా వ్యవహరించండి.'అలా సూచన చేశారు. ఆ తరువాత మరల 'నీవు నీ ఒంటెను నాకు అమ్ముతావా?' అని అడిగారు. అందుకు నేను అవును అమ్ముతాను అని సమాధానం ఇచ్చాను. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దానిని నా నుండి ఒక ఔకియా వెండికి కొన్నారు. ఆ తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నా కంటే ముందే మదీనా చేరుకున్నారు, మరియు నేను మరుసటి రోజు ఉదయం వచ్చాను. నేను మసీదులోకి ప్రవేశించినప్పుడు, మస్జిద్ ప్రవేశద్వారం వద్ద ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కనిపించారు. , 'మీరు ఇప్పుడే వచ్చారా?' అని అడిగారు. నేను, 'అవును' అని జవాబిచ్చాను. అప్పుడు ప్రవక్త (స) 'మీ ఒంటెను వదిలి రెండు రకాతుల నమాజ్ చేయడానికి లోపలికి వెళ్లండి' అని ఆదేశించారు. కాబట్టి నేను లోపలికి వెళ్లి నమాజ్ చేశాను. ఆ తరువాత హుజూర్ (స) హజ్రత్ బిలాల్ రజితో, 'ఒక ఔకియా వెండిని అతని కోసం తూకం వేసి ఇవ్వండి' అని చెప్పారు. మార్గ మధ్యలో నిర్ణయించబడిన ఒంటె యొక్క ధర అది. హజ్రత్ బిలాల్ రజి వెండిని తూకం వేసి నాకు కొంచెం అదనంగా ఇచ్చాడు. నేను బయలుదేరుతుండగా, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు, 'జాబిర్‌ను నా దగ్గరకు తీసుకురండి.' జాబిర్ రజి ఇలా తెలిపారు. నేను నాలో ఇలా అనుకున్నాను, 'ప్రవక్త నా ఒంటెను నాకు తిరిగి ఇస్తారు, దానిని తిరిగి తీసుకోవడం కంటే అసంతృప్తి కరమైన మరొక విషయం నాకు మరొకటి లేదు.' ప్రవక్త (స) ఇలా అన్నారు. 'నీ ఒంటెను తిరిగి తీసుకొని వెళ్ళుము, దాని ధరను కూడ తీసుకొని వెళ్ళుము". అంటే హజ్రత్ జాబిర్ రజి ఆలోచనలకు పూర్తి భిన్నముగా. జాబిర్ రజి ఇలా ఆలోచించారు. ఒంటెను తిరిగి ఇచ్చినచో బహుశా దాని ధరను కూడ తిరిగి ఇవ్వవలసి వస్తుంది కావచ్చును. కాని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఒంటెను మరియు దాని చెల్లింపు నగదును రెండింటినీ తన వద్ద ఉంచుకోవాలని ఆదేశించారు. ప్రవక్త (స) నగదును తిరిగి తీసుకోలేదు. **(సహీబుఖారీ, కితాబుల్-బుయు', బాబ్ షరా' అద్-దవాబ్ వల్-హిమార్, హదీస్ 2097)**

కొద్ది పరిమాణంలో ఉన్న నీరు సమృద్ధిగా లభించడం వంటి మరొక అద్భుత సంఘటన గలదు. హజ్రత్ జాబిర్ రజి ఇలా వివరించారు: "ఈ యుద్ధంలో, దైవ ప్రవక్త ఒకసారి నాతో ఇలా అన్నారు. 'ఓ జాబిర్! ప్రజలను వజూ చేసుకోమ్మని ప్రకటించుము. అందుకు నేను 'నా మాట వినండి! వజూ చేయండి! వజూ చేయండి! వజూ చేయండి!' అని ప్రకటించారు. అయితే, ఈ ప్రకటన చేసిన తర్వాత, నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లంతో ఇప్పుడు ' వజూ చేసుకోవడానికి ప్రజల వద్ద ఒక్క చుక్క కూడా నీళ్ళు లేవు అని చెప్పాను. అందుకు దైవ ప్రవక్త (స) ఫలాన బిన్ ఫలాన అన్సారీ అనుచరుడి వద్దకు వెళ్ళి చూడము. అతని తోలు సంచిలో ఉండవచ్చును అని అన్నారు. నేను వెళ్లి ఆ తోలు సంచి మూతిని తెరిచి చూడగా కొన్ని నీళ్ళు కనిపించాయి. ఒకవేళ ఆ నీటిని పొడి నేలపై పోస్తే అది పీల్చుకోబడుతుంది (అంటే చాలా తక్కువగా ఉన్నాయి.) కాబట్టి, నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వద్దకు వచ్చి, 'ఓ అల్లాహ్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం, వజూ చేసుకోవడానికి సరిపడ నీళ్ళు అందులో కూడ లేవు. చాలా తక్కువగా ఉన్నాయి. ఒకవేళ నేను ఆ నీటిని పారబోసినచో పొడి నేల పీల్చుకుంటుంది అని అన్నాను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం, 'ఆ నీటిని నా దగ్గరకు తీసుకురండి' అని అన్నారు. నేను తీసుకువచ్చాను, మరియు దైవ ప్రవక్త (స) ఆ నీటిలో తన చేయిని వేసి ఏదో (ప్రార్థన) చదవడం ప్రారంభించారు. దుఆ చేశారు. ఏ దుఆ చేశారో నాకు తెలియదు. ఆపై ప్రవక్త (స) నీటి సంచిని సున్నితంగా పిండారు. తరువాత ప్రవక్త (స) నన్ను, 'ఒక పెద్ద కుండను తీసుకురండి' అని ఆదేశించారు. నేను వారి ముందు టబ్‌ను ఉంచాను. దైవ ప్రవక్త (స) తన చేతులను టబ్ లోపల ఉంచి, తన వేళ్లను విస్తృతంగా విస్తరించి, ఆపై తన చేతులను టబ్ దిగువ వైపుకు చాచాడు (ప్రవక్త(స) మొదట తన చేతులను దానిపై విస్తరించి, ఆపై అడుగు వైపుకు చేరుకున్నారు). తరువాత, ప్రవక్త (స), 'జాబీర్, నా చేతిపై నీరు పోసి బిస్మిల్లాహ్ (అల్లాహ్ పేరుతో) పఠించండి అన్నారు. (ప్రవక్త (స) చేతులపై ఉన్న నీటిని పోయమని అతనికి సూచించడం జరిగింది).' నేను అలా చేసాను, మరియు బిస్మిల్లాహ్ పఠనం తర్వాత, ప్రవక్త (స) వ్రేళ్ళ మధ్య నుండి నీరు ఫౌంటెన్ లాగా ప్రవహించడం ప్రారంభించిది, అలా అది పూర్తిగా నిండిపోయింది. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం, 'ఓ జాబీర్, నీరు అవసరమైన ప్రతి ఒక్కరికి ఇవ్వండి' అని ఆదేశించాడు. ప్రజలు వచ్చి, కడుపు నిండి తాగి, పూర్తిగా సంతృప్తి చెందారు. నేను, 'ఇంకెవరికైన నీరు అవసరమా?' అని అడిగాను. అందరూ సంతృప్తి చెందిన తర్వాత, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం తన చేతిని టబ్ నుండి తీసివేసారు, అది ఇంకా నీటితో నిండి ఉంది. **(సహీ ముస్లిం, కితాబ్ జ్-జుహ్ద్ వ ర్-రకాయిక్, బాబ్ హదీథ్ జాబిర్, హదీస్ 3013)**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఇటువంటి అద్భుతాల గురించి, హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా పేర్కొన్నారు:

"ఒక నిర్దిష్ట స్థాయిలో దైవిక సహవాసంలో, ఒక మానవుడు కొన్నిసార్లు వారి సామర్థ్యానికి మించిన శక్తిని దైవిక రూపంలో కొంత రూపంతో కూడిన శక్తిని ప్రదర్శించగలడు. బదర్ యుద్ధంలో, మన నాయకుడు మరియు గురువు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం అవిశ్వాసుల వైపు ఒక పడికెడు గులకరాళ్ళను విసిరారు, దుఆతో పాటు కాదు, కానీ తన స్వంత ఆధ్యాత్మిక శక్తితో. ఆ గులకరాళు ్ళ దైవిక శక్తిని పొంది అసాధారణ ప్రభావాన్ని చూపాయి, ప్రత్యర్థి సైన్యంలోని ప్రతి ఒక్కరి కన్నులు మూసుకపోయాయి. వారిని నిస్సహాయత మరియు నిరాశ అధిగమించడం వలన వారు అర్థాంతరంగా పారిపోవడం ప్రారంభించారు. ఈ అద్భుతాన్నే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ క్రింది పద్యంలో సూచిస్తున్నాడు: వమా రమైత ఇజ్ రమైత వలాకిన్నల్లాహా రమా (అన్ఫాల్:18) "అంటే, మీరు ఆ పిడికెడు వేసినప్పుడు, అది మీరు కాదు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వేశాడు. మరో మాటలో చెప్పాలంటే, దేవుని దాగి ఉన్న శక్తి ప్రభావం చూపింది. ఏ మానవ శక్తి కూడా దీనికి కారణం కాలేదు.

అదే విధంగా, దైవిక శక్తి ద్వారా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం చేసిన మరో అద్భుతం ఏమిటనగా, చంద్రుని చీలిక, ఇది దైవిక శక్తి ద్వారా ప్రదర్శించబడింది. దైవిక శక్తితో నిండిన తన వేలిను చంద్రుడి వైపు చూపించడం ద్వారా మాత్రమే ఇది జరిగింది, ఎందుకంటే ఇది ఏ ప్రార్థనతోనూ జరగలేదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన శక్తితో పూర్తిగా ప్రదర్శించిన మరియు ఏ దుఆ చేయకుండానే ప్రదర్శించిన అనేక ఇతర అద్భుతాలు ఉన్నాయి. చాలా సందర్భాలలో, దైవ ప్రవక్త (స) తన వేళ్లను ఒక కప్పు నీటిలో ముంచి నీటిని ఎంతగానో గుణించారు. మొత్తం సైన్యం మరియు వారి ఒంటెలు మరియు గుర్రాలు ఆ నీటిని తాగారు, తాగాయి. అయినప్పటికీ నీటి అసలు పరిమాణం తగ్గలేదు. చాలా సందర్భాలలో, మూడు లేదా నాలుగు రొట్టెలపై తన చేతిని ఉంచడం ద్వారా, వారు వేలాది మంది ఆకలిని తీర్చారు. కొన్ని సందర్భాలలో, వారు తన పెదవులతో కొద్ది మొత్తంలో పాలను ఆశీర్వదించడంతో చాలా మంది ప్రజలు ఆ పాలను తాగి తృప్తి చెందారు. కొన్ని సందర్భాలలో, ఉప్పునీటి (లేదా ఉప్పు) బావిలో తన లాలాజలం జోడించడం ద్వారా, వారు ఆ నీటిని తీపిగా మార్చారు. కొన్ని సందర్భాలలో, తీవ్రంగా గాయపడిన వ్యక్తులపై తన చేతులను ఉంచడం ద్వారా వారి గాయాలను నయం చేశారు. కొన్ని సందర్భాలలో, యుద్ధంలో తగిలిన గాయాల ఫలితంగా పడిపోయిన వ్యక్తుల కళ్ళను వారు (స) అమార్చి, తన చేతి ఆశీర్వాదంతో వారిని స్వస్థపరిచాడు. ఈ విధంగా, ప్రవక్త (స) తన వ్యక్తిగత శక్తితో అనేక ఇతర అద్భుతాలు చేశారు. వాటి వెనుక దాగి ఉన్న దైవిక శక్తి పనిచేసింది. **(ఆయినే కమాలాతే ఇస్లాం, రూహానీ ఖజాయిన్ సంపుటి 5, పేజీలు. 65-66)**

అల్లాహుమ్మా సల్లిఆలా ముహమ్మదిన్ వ్వ ఆలే ముహమ్మదిన్ వ్వ బారిక్ వ సల్లిమ్ ఇన్నక హమీదుమ్మజీద్.

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

బిస్మిల్లా హిర్రహ్మానిర్రహీం.

ప్రశ్న: హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా తమ ప్రసంగం ప్రారంభంలో కోవిడ్ మహమ్మారి తరువాత ప్రపంచాన్ని భయంకరమైన స్థితికి తీసుకువచ్చిన ఏ సమస్యను గూర్చి ప్రస్తావించారు.?

సమాధానం: హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: ముందుగా కోవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని ఇబ్బందులకు గురి చేసింది. ఇప్పుడు ఆ మహమ్మారి పూర్తిగా తగ్గకముందే నేడు ప్రపంచంలో యుద్ధాల వాతవరణం నెలకొంటున్నది. ఈ వాతవరణం ప్రపంచాన్ని ఒక భయంకరమైన స్థితికి తీసుకవచ్చింది. ప్రపంచపు ఏ దేశం కూడ ఈ భయంకరమైన వినాశనం నుండి బయటపడుతున్నట్లుగా ఎక్కడ కనిపించడం లేదు.

ప్రశ్న: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం యూరప్ మరియు ఆసియా భూభాగాలను గూర్చి ఎలాంటి భవిష్యవాణి చేశారు?.

సమాధానం: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం యురప్ మరియు ఆసియా భూభాగాలను గూర్చి ఇలా భవిష్యవాణి చేశారు. "ఓ యూరప్! నీవు కూడ శాంతియుతంగా లేవు. ఓ ఆసియా! నీవు కూడ సురక్షితముగా లేవు.ఓ దీవులలో జీవించు ప్రజలారా! ఏ కల్పిత దేవుడు కూడ మీకు ఎలాంటి సహాయంను అందించలేడు. నగరాలు కుప్పకూలిపోవడాన్ని నేను చూస్తున్నాను. జనసాంద్ర ప్రాంతాలను పడుబడిన ప్రాంతాలుగా చూస్తున్నాను."

ప్రశ్న: నిజమైన శాంతియుత వాతవరణం ఎప్పుడు నెలకొంటుంది?.

సమాధానం: హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు. నిజమైన శాంతియుత వాతవరణం ఒక అధ్వితీయుడైన దైవం ఉన్నడాని విశ్వసించనంత వరకు ఏర్పడదు. మరల ఇలా తెలిపారు. ప్రజల మనస్సులలో నిజమైన సోదరభావం ఏర్పడనంత వరకు నిజమైన శాంతియుత వాతవరణం ఏర్పడదు. నిజమైన సోదరభావాలు ఏకేశ్వరుడై అల్లాహ్ ను విశ్వసించకుండా ఏర్పడవు.

ప్రశ్న: హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ నిజమైన శాంతియుత వాతవరణాన్ని ఏర్పాటు చేయుటకు ఏలాంటి సూచనలు ఇచ్చారు?.

సమాధానం: హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు. " వ్యక్తిగత, కుటుంబపరమైన, వంశపరమైన, జాతి పరమైన, దేశపరమైన ప్రాధాన్యతనలను అధిగమించినప్పుడే నిజమైన శాంతి స్థాపన సాధ్యమవుతుంది. మానవుడు తనపై ఒక అధ్వితీయుడైన దేవుడు ఉన్నాడు, అతడు కేవలం నా ఒక్కరి కోసమే కాకుండా ప్రపంచీకులందరి కోసం శాంతియుత వాతవరణాన్ని ఆకాంక్షిస్తున్నాడనే విషయాన్ని అర్థం చేసుకున్నప్పుడే అట్టి ప్రాధాన్యతలను అధిగమించు స్థితికి మానవుడు చేరుకోగలడు.

ప్రశ్న: అల్లాహ్‌తాలాయే శాంతిని స్థాపన చేయును అనే అభిమతాన్ని ఎవరు ప్రవేశపెట్టుచునన్నారు?.

సమాధానం: హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా తెలిపారు: అల్లాహ్ తాలాయే శాంతిని స్థాపన చేయును అనే అభిమతాన్ని కేవలం ఇస్లాం మాత్రమే ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వార ప్రవేశపెట్టుతుంది.

ప్రశ్న: దురదృష్టవంతులమని మనం ఎప్పుడు అనబడుతాము?.

సమాధానం: హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఖుర్‌ఆన్ కరీంను అవతరింపజేసి మానవజాతిపై ఎనలేని ఉపకారం చేశాడు. ఒకవేళ మానవుడు వాటి నుండి ప్రయోజనాలను పొందకుండా తమను నాశనం చేయునట్టి స్వార్థ ప్రయోజనాలకు బానిసలైనచో అంతకు మించిన దురదృష్టం మరేముంటుంది??

ప్రశ్న: ప్రస్థుతం నెలకొన్ని ప్రాపంచిక పరిస్థితుల నుండి మానవుడు ఏ విధముగా కాపాడుకోగలడు?.

సమాధానం: హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా తెలిపారు. "ఇలాంటి పరిస్థితులలో ఏదైన ఆశాజనకమైన నమ్మకం ఉన్నచో, అభయపు పూచికత్తు ఉన్నచో అది కేవలం ఒకే ఒక మహోన్నత స్వరూపం. ఏకేశ్వరుడైన అల్లాహ్‌యే ఆ స్వరూపానికి శాంతి, సామరస్యతలతో కూడిన బోధనలను ఇచ్చి ఈ ప్రపంచంలో అవతరింపజేశాడు. వారే శాంతి చక్రవర్తులు. మానవులందరిలో వారే అల్లాహ్ తాలాకు అధికముగా ప్రియమైనవారు. వారిపైనే అల్లాహ్ తాలా యొక్క చివరి మరియు సంపూర్ణమైన, పరిపూర్ణమైన ధర్మగ్రంథంను అవతరింపజేశాడు. ఆ బోధనలు ప్రేమానురాగాలతో కూడినవి. వారు తమకు అల్లాహ్ తాలాతో ఉన్న అనుబంధం వలన తమపై అవతరించబడిన బోధనలను ప్రపంచంలో వ్యాపింప జేయుటకు, ప్రపంచాన్ని వినాశనం నుండి కాపాడుటకు చింతిస్తూ, అందుకోసం తీవ్రముగా బాధపడసాగారు. ఈ క్రమంలో తమ జీవితాన్నే నాశనం చేసుకోవడానికి సిద్ధపడ్డారు. ఎంతగా తమను అంకితం చేసుకున్నారనగా, ఎంతగా బాధపడ్డారనగా, ఎంతగా ఏడుస్తూ అల్లాహ్ తాలా తో దుఆలు చేశారనగా చివరికి ఆ స్థితిని చూసి అల్లాహ్ తాలాయే ల అల్లక బాఖిఉన్ న్నఫ్‌సక అల్లా యకూనూ మోయినీన్ (ష్షురాఅ:4) అనగా వారు విశ్వసించడం లేదని నీవు నీ ప్రాణాలను అర్పించుటకు సిద్ధపడ్డావా?.

ప్రశ్న: యుద్ధాలు నెలకొన్నచో ఎలాంటి పరిస్థితులు ఏర్పడుతాయి?.

సమాధానం: హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు. కొన్ని చోట్ల విశ్లేషకులు కూడ అంగీకరించు విషయమేమనగా యుద్ధాల వలన ఎంతటి వినాశనం చోటు చేసుకుంటుందనగా ఒక అంచనా ప్రకారం యుద్ధం జరుగుతున్నప్పుడు మరియు జరిగిన తరువాత రెండు సంవత్సరాల వరకు పరమాణు బాంబులను ఉపయోగించడం వలన ప్రపంచపు 66% జనాబా పూర్తిగా ఈ ప్రపంచం నుండి కనుమరుగు అవుతుంది.

ప్రశ్న: యూరప్ మరియు పశ్చిమ ఆఫ్రీకా ప్రజలు ఏ ఆలోచనలో మునిగి యున్నారు?.

సమాధానం: హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు. యూరప్ మరియు పశ్చిమ దేశాలు మరియు అభివృద్ధి చెందిన దేశాలు ఆలోచిస్తున్నదేమనగా, యుద్ధ వాతవరణం నెలకొన్న ప్రాంతాలు, విపత్తులు ఏర్పడుచున్న ప్రాంతాలు, దేశాలు , వినాశనం అయ్యే పరిస్థితులు ఏర్పడుతున్న దేశాలు అవన్నియు మా ప్రాంతాల నుండి వేల కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. కావున మేము సురక్షితముగానే ఉంటాము అని ఆలోచిస్తున్నాయి.

ప్రశ్న: అభివృద్ధి చెందిన దేశాలు యుద్ధాలను విస్తరింపజేయుటకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నాయి?.

సమాధానం: హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: అభివృద్ధి చెందిన దేశాలు ఆయా దేశాలకు తమ ఆయుధాలను విక్రయిస్తున్నారు. తద్వారా వారి ఆయుధాలు అమ్ముడుపోతాయి. వారు చనిపోతే చనిపోనివ్వు మనకు వచ్చే నష్టం ఏమిటి? అని ఆలోచిస్తున్నాయి.

ప్రశ్న: తమ ప్రయోజనాల కోసం అభివృద్ధి చెందిన దేశాలు ఆయుధాలను విక్రయిస్తూ ఏ విషయాన్ని మర్చిపోతున్నాయి?.

సమాధానం: హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు. ఈ పరిస్థితులు వారిపై కూడ ఏర్పడుతాయి అనే విషయాన్ని వారు మర్చిపోతున్నారు. వారు తమ అభివృద్ధిని చూసుకోవడం వలన వారి తెలివి తేటలు తెల్లారిపోతున్నాయి. చూపు మందగిస్తుంది. నేడు ప్రపంచం మొత్తం చూస్తుంది. ఏ విషయంలో భయపడ్డారో ఆ భయమే నిజమైనది. యూరప్‌లో కూడ యుద్ధ వాతవరణం నెలకొన్నది.

ప్రశ్న: ఒకవేళ మనకు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపట్ల స్వచ్ఛమైన ప్రేమాభిమానాలు ఉన్నచో మనం ఏమి చేయాలి?.

సమాధాన: హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల స్వచ్ఛమైన అభిమానం ఉన్నచో మనం హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలను అనుసరించాలి. వాటిని ప్రపంచంలో విస్తరింపజేయాలి. నేడు ప్రపంచంలో శాంతి సామరస్యతలను పెంపొందించుటకు ఇదొక్కటే మార్గం అని ప్రపంచీకులకు తెలియజేయాలి. మరియు శాంతి సామరస్యతలతో కూడిన బోధనలను బోధించు మహోన్నతునితో ముడిపడి ఉండాలి. అలా ఇహపరలోకాలలో తమ సురక్షిత జీవనానికి సమాగ్రిని ఏర్పర్చుకోవాలి.

ప్రశ్న: ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మానవజాతి పట్ల ఎంతటి చింతన ఉన్నది?.

సమాధానం: హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా తెలిపారు. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంగారికి మానవ జాతి పట్ల ఉన్న్ని చింతనను గూర్చి, బాధను గూర్చి , ఆవేదనను గూర్చి అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ కరీంలో ల అల్లక బాఖిఉన్ న్నఫ్‌సక అల్లా యకూను మోమినీన్ (అష్షురాఅ: 4) అనగా వారు విశ్వసించడం లేదని నీవు నీ ప్రాణాలను నాశనం చేసుకుంటావా?.

ప్రశ్న: యూక్రేయిన్ వలన ఎలాంటి పరిస్థితులు ఏర్పడుచున్నాయి?.

సమాధాన: హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: యూక్రేయిన్ వలన రష్యా మరియు నాటో దేశాలు పోటీపడుతున్నాయి. చివరికి విజయం ఎవరిని వరిస్తుంది? ఇరు దేశాలకు ఎంతటి నష్టం వాటిల్లబోతుంది? అనే విషయం అల్లాహ్ తాలాకే తెలుసు. కాని ఒక ఖచ్చితమైన విషయమేమనగా ఆ యుద్ధ ఫలితాలు మాత్రం చాలా భయంకరముగా ఉంటాయి. ఒకవేళ ఇప్పటికి కన్నులు తెరుచుకోక పోతే ఒక భయంకరమైన వినాశనాన్ని చూడవలసి వస్తుంది.

ప్రశ్న: కొందరు విశ్లేషకులు ఈ యుద్ధాలను గూర్చి ఎలాంటి అభిప్రాయాలను వ్యక్తపరుస్తున్నారు?.

సమాధానం: హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు. కొన్ని చోట్ల కొంత మంది విశ్లేషకులుఈ యుద్దాలను గూర్చి తమ అభిప్రాయాలను ఈ విధముగా వ్యక్త పరుస్తున్నారు. అనగా యుద్ధాల వలన ఏర్పడునట్టి వినాశనం ఎంత భయంకరముగా ఉంటుందనగా ఒక అంచనా ప్రకారం యుద్ధ సమయంలో మరియు యుద్ధం జరిగిన తరువాత రెండు సంవత్సరాల వరకు కూడ ఈ పరమాణు బాంబులను ఉపయోగించడం వలన ఒక అంచనా ప్రకారం 66% జనాబా కనుమరుగు అవుతుంది ఎవరి ఊహగానాలకు అందనంత వినాశనం ఏర్పడుతుంది. ఒక సాధారణ మానవుడు ఈ వినాశనాన్ని అంచన కూడ వేయలేడు.

ప్రశ్న: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఖుర్‌ఆన్ కరీంను ఎందుకు విశ్వసించాలి?.

సమాధానం: హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు. నేడు ఆకాశం క్రింద కేవలం ఒకే ఒక ప్రవక్త ఉన్నాడు మరియు ఒకే ఒక దైవ గ్రంథము ఉన్నది. అనగా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం. ప్రవక్తలందరికంటే గొప్పవారు. సందేశహరులందరిలో సంపూర్ణులు, పరిపూర్ణులు. ప్రవక్తలందరికి నాయకులు. మానవ జాతికే శ్రేష్టులు. ఈ మహోన్నతుడిని అనుసరించడం వలన అల్లాహ్ తాలాను పొందవచ్చును. అంధాకారపు పరదాలు దూరమైపోతాయి. ఈలోకంలోనే నిజమైన మోక్షపు సంకేతాలు కనినిస్తుంటాయి. స్వచ్ఛమైన సంపూర్ణమైన మార్గదర్శకాలతో కూడిన, ప్రభావశీలత కల్గిన ఖుర్‌ఆన్ షరీఫ్ ద్వారా సత్యబోధనలు, విజ్ఞతలు లభిస్తాయి. మానవ కల్మషాల నుండి మనస్సు పవిత్రమవుతుంది. మానవుడు మూర్ఖత్వం, నిర్లక్ష్యం మరియు అనుమానపు పరదాల నుండి బయటికి వచ్చి ఖచ్చితమైన విశ్వాసం అనే స్థాయికి చేరుకుంటాడు.

ప్రశ్న: మనం ఎప్పుడు విద్య విజ్ఞానంల నుండి సరైన అవగాహనను పెంపొందించు కోగలము?.

సమాధానం: హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: నిజమైన దైవారాధకులే నిజమైన శాంతికాములు అవుతారు. ఒకవేళ ముసల్మానులు ఈ విషయాన్ని వాస్తవ రూపంలో అర్థం చేసుకున్నట్లైయితే, అందుకు అనుగుణముగా నడుచుకున్నట్లైయితే, ప్రపంచంలో నిజమైన శాంతి, సామరస్యతలు స్థాపించు వారు వీరే అవుతారు. కాని మరల గుర్తుంచుకోవలసిన విషయమేమనగా ఇందుకోసం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్య దాసుడితో తప్పకుండా ముడిపడి ఉండవలసి ఉంటుంది. అప్పుడే విద్యవిజ్ఞానంల సరైన అవగాహన కల్గుతుంది.

ప్రశ్న: నిజమైన శాంతి భద్రతలను నెలకొల్పుటకు ముఖ్యముగా ఏమి కావాలి?.

సమాధానం: హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు. ప్రతి అహ్మదీయుడు ప్రపంచంలో నిజమైన శాంతి భద్రతలను నెలకొల్పడం కోసం ఏకేశ్వరుడైన అల్లాహ్‌పై ఖచ్చితమైన విశ్వాసాన్ని ఏర్పర్చుకోవాలి. అల్లాహ్ యొక్క ప్రేమాభిమానాలను తమ మనస్సులో పదిల పర్చుకోవాలి. మరెలాంటి ప్రేమ ఆ స్థానానికి చేరుకోకూడదు. అతని ఆదేశాలకు అనుగుణముగా నడుచుకోవడానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించిన బోధనలు అనగా ఖుర్‌ఆన్ కరీంను తమ జీవితంలో భాగంగా మల్చుకోవాలి. మన ప్రామాణికం ఎప్పుడు ఈ స్థాయికి చేరుకుంటుందో అనగా ఖుర్‌ఆన్ కరీం యొక్క ప్రతి ఆదేశాన్ని మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి ప్రవచనాన్ని, ఆచరణను మన జీవిత భాగంగా మలుచుకున్నప్పుడే మనం ప్రపంచానికి సరైన విధానంలో ఇస్లాం యొక్క నిజమైన సందేశాన్ని అందించగలము. వారికి నిజమైన శాంతి భద్రతలను కల్పించు విధానంను కేవలం బోధనలతోనే కాకుండా స్వయముగా ఆచరణాత్మకముగా చూపించగలము. ఈ విధానమే ప్రపంచంలో నిజమైన శాంతి భద్రతలను స్థాపించుటకు అనువైన మార్గం.

ప్రశ్న: జల్సాలో పాల్గొన్న స్త్రీ పురుషుల సంఖ్య ఎంత?.

సమాధానం: హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: జల్సాలో పాల్గొన్నవారి మొత్తం సంఖ్య 19, 720. ఇందులో మహిళలు 9,482 కాగా, 10, 300ల మంది పురుషులు పాల్గొన్నారు. వీరే గాకుండా ఇతర మాధ్యమాల ద్వారా జల్సా కార్యక్రమాలను తిలకించువారు సంఖ్య విన్నవారి సంఖ్యను చూసినచో వారి సంఖ్య కూడ 40,000లకు పైబడి యున్నది.

ప్రశ్న: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను మనస్ఫూర్తిగా అనుసరించడం వలన మానవుడు ఏ స్థాయికి చేరుకుంటాడు?.

సమాధానం: హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను మనస్ఫూర్తిగా అనుసరించడం వలన మానవుడు అల్లాహ్ తాలాను నిజముగా ప్రేమించు స్థాయికి చేరుకుంటాడు. ఈ నిజమైన ప్రేమాభిమానాలతో కూడిన మానవుని ప్రతి పలుకు, ఆచరణ అల్లాహ్ తాలా ప్రీతిని పొందునట్లుగా చేస్తుంది.

ప్రశ్న: ఒకరిపై నిజమైన ప్రేమాభిమానాలు ఏర్పడినప్పుడు వారి స్థితి ఎలా మారుతుంది?.

సమాధానం: హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తెలిపారు. ఒకరితో ప్రేమ ఏర్పడినప్పుడు అతని ప్రతి ఆచరణ, ప్రతి వాక్యమునకు అనుగుణముగా నడుచుకోనుటకు ఆ మానవుడు ప్రయత్నిస్తాడు. అతని ప్రతి మాటను వినడానికి , అందుకు అనుగుణముగా నడుచుకోవడానికి ప్రయత్నిస్తాడు.

ప్రశ్న: ప్రసంగం చివరిలో హుజూర్ అన్వర్ జమాఅత్ సభ్యులను ఏమే దుఆలు చేయాలని సూచించారు?.

సమాధానం: హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు. దుఆలో అందరు జల్సాలో పాల్గొన్నవారందరికి జల్సా శుభములను అనుగ్రహించమని, ప్రతి ఒక్కరికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం దుఆల వారసులుగా చేయమని, త్వరగా ప్రపంచంలో శాంతిని స్థాపించమని తద్వార మనం విశృత స్థాయిలో మన జల్సాలను నిర్వహించుకొనుటకు, అంతే వైభవంగా అన్ని రకాల చింతనల నుండి విముక్తిని పొంది జల్సాను నిర్వహించుకొనుటకు అవకాశాన్ని కల్పించమని దుఆలు చేయండి. అదే విధముగా ఈ జల్సాలు మన ఆధ్యాత్మిక మరియు విజ్ఞాన దాహాన్ని తీర్చు అవకాశాన్ని కల్పించుగాకా!. మరియు వాస్తవానికి కూడతమ జీవితాలను ఇస్లామీయ బోధనలకు అనుగుణముగా అలవర్చుకొను భాగ్యాన్ని కల్పించుగాకా!. అల్లాహ్ తలాలా ప్రేమానురాగాలను పొందువారము అవుదుము గాకా!? అల్లాహ్ తాలా ఇందుకు మనకు అనుగ్రహాన్ని కల్పించుగాకా!.

ప్రశ్న: మనకు ఎప్పుడు అల్లాహ్ తాలా ప్రీతి లభిస్తుంది?.

సమాధానం: హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఇలా తెలిపారు: ఈ విధానంను మనం ఎల్లప్పుడు మనం ముందు ఉంచుకుంటూ ఈ విధముగా ఆలోచించాలి. అనగా ఒకవేళ మనం కేవలం మన కోసం, మన జాతి ప్రజల కోసం, మన దేశ ప్రజల కోసం మాత్రమే సుఖ శాంతులను కోరుకున్నట్లైతే ఇలాంటి స్థితిలో మనకు ఎన్నడు అల్లాహ్ తాలా యొక్క సహాయ సహకారాలు లభించవు. అతని ప్రీతి ఎన్నడు మనకు దక్కదు. కాని మనం ప్రతి పని అల్లాహ్ తాలా ప్రీతి కొరకే చేయాలనే భావనలను కల్గియున్నప్పుడు మాత్రమే నిజమైన సుఖ శాంతులు నెలకొంటాయి. లేనిచో ఎన్నడు నెలకొనలేవు.

ప్రశ్న: ప్రపంచంలో నేడు జరుగుతున్న యుద్ధాలకు గల కారణాలు ఏమిటి?.

సమాధానం: హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపారు. ప్రపంచంలో నేడు జరుగుతున్న యుద్ధాలకు , తగాదలు, అల్లరులకు గల కారణం మానవుని ఉద్దేశాలు సరిగా లేక పోవడమే.

ప్రశ్న: ఎవరి ద్వారా మనం అల్లాహ్‌తాలా అనుగ్రహాన్ని మరియు అతని అనుసరణను పొందగలము?.

సమాధానం: హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: అల్లాహ్ తాలా ఆం హజ్రత్ం సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరింపజేసిన బోధనలలో ఇలా తెలిపాడు. అనగా ఖద్ జాఅకుం మ్మినల్లాహి నూరున్ వ్వ కితాబున్ మ్ముబీయిన్ యహదీ బిహిల్లాహు మనిత్తబఅ రిజ్వానహు సుబులస్సలామి (మాయిదా: 16-17) అనగా నిశ్చయముగా మీ వద్దకు అల్లాహ్ నుండి ఒక తేజస్సు వచ్చింది. మరియు ఒక ప్రకాశవంతమైన గ్రంథము అవతరించింది. అల్లాహ్ తాలా వాటి ద్వారా ఎవరైతే అతని అనుగ్రహమును ఆశించుతారో వారికి సురక్షితమైన మార్గముల వైపు మార్గదర్శకం చేయును.

ప్రశ్న: మనం ఎప్పుడు మన ఇహ పరలోకాలను సరిచేసుకోగలము?.

సమాధానం: హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా తెలిపారు: ఒకవేళ మనం మన ఇహ పర లోకాలను చక్కదిద్దుకోవాలని భావించుకున్నచో ముందుగా మనం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పై అవతరించిన అల్లాహ్ తాలా యొక్క ఈ గ్రంథాన్ని మన ముందుంచుకోవాలి. యహది బిహి మనిత్తబ రిజ్వానహు సుబులస్సలామి అనగా ఈ ప్రకాశవంతమైన గ్రంథాన్ని ఎల్లప్పుడు నీ ముందుంచుకొనుము. ఈ ప్రకాశవంతమైన గ్రంథపు మార్గదర్శకాలను చదువుము. వాటిని మరియు పాటించుము. అప్పుడే శాంతియుత మార్గములపై నడుచువారిగా మారుతారు.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)


Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క వాగ్దానానికి అనుగుణంగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన సేవకుడి (అ) జమాఅత్ పై సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క అనుగ్రహాలు ప్రతి రోజు కురుస్తుంటాయి........ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఏవిదముగా అనుగ్రహిస్తాడు?, ఏ విధముగా అల్లాహ్ తాలా ప్రజల హృదయాలను జమాఅత్ వైపు మరల్చుతున్నాడు. ఏ విధముగా ప్రజల విశ్వాసాన్ని ఎలా బలపరుస్తాడు? మరియు శత్రువులకు ఏ విధముగా అపజయాన్ని చేకూర్చుతాడు? అనే అసంఖ్యాక సంఘటనలను ప్రజలు నాకు వ్రాస్తుంటారు. వాటిలో కొన్నింటిని నేను ఈ రోజు కూడా ప్రస్తావిస్తాను, ఎందుకంటే ఈ సంఘటనలు చాలా మంది అహ్మదీయుల హృదయాలలో విశ్వాసాన్ని బలపరిచే సాధనంగా మారాయి.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఏ విధముగా వివిధ తబ్లీగ్ కార్యక్రమాల ద్వారా ప్రజలను అహ్మదీయత్ లోకి తీసుకవస్తున్నాడు?, ఎలా నూతన జమాఅత్‌లు స్థాపించబడుతున్నాయి. అనే దానికి సంబంధించి, కాంగో కిన్షాసాలోని స్థానిక మిషనరీ హమీద్ సాహిబ్, గారు ఇలా వ్రాసారు. అక్కడ మనకు ఒక రేడియో స్టేషన్ కూడా ఉంది. "ఉవిరాలో నగరంలో మన రేడియో కార్యక్రమం విన్న తర్వాత, స్థానిక మసీదు ఇమామ్ ఇసా సాహిబ్ మమ్మల్ని సంప్రదించి, మిషన్ హౌస్‌కి వచ్చారు. అతను జమాఅత్ యొక్క సందేశాన్ని అర్థం చేసుకున్నాడు మరియు బైఅత్ చేశాడు. వాస్తవానికి, అతను బైఅత్ చేయడమే కాకుండా, అతను తన గ్రామమైన కిలిబా ఒండేజీకి తిరిగి వచ్చి తబ్లీగ్ చేయడం ప్రారంభించాడు. అతని తబ్లీగ్ ఫలితంగా, 24 మంది వ్యక్తులు అహ్మదీయత్‌లోకి ప్రవేశించారు. మా కేంద్ర మిషనరీ సందర్శన కోసం అక్కడికి వెళ్లినప్పుడు, మరో ఎనిమిది మంది వ్యక్తులు బైఅత్ చేశారు. ఈ విధంగా, అక్కడ ఒక జమాత్ స్థాపించబడింది.ఇప్పుడు, ఒక వైపు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ మంచి స్వభావం గల ఇమామ్‌ని సందేశాన్ని వినడానికి మరియు అర్థం చేసుకోవడానికి అనుగ్రహాన్ని ప్రసాదించాడు. మరోవైపు, పాకిస్తాన్‌లో ఉలమాలకు మాత్రం సమాజాన్ని వ్యతిరేకించడం తప్ప ఏమీ తెలియదు.

ఉమర్ మునవ్వర్ ఒక ముఅల్లిమ్ గారు తబ్లిగ్ ప్రయోజనం కోసం కాంగో కిన్షాసాలోని మై-నోంబే జిల్లాలోని ఒక గ్రామానికి పంపబడ్డాడు. వహాబీ ముస్లింలకు చెందిన మసీదును సందర్శించి ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. కొంతమంది తుంటరి యువకులు మసీదు వెలుపల కేకలు వేయడం ప్రారంభించారు మరియు అతనిపై రాళ్లతో కొట్టడం ప్రారంభించారు. ఆఫ్రికాలోని ప్రజలు నిరక్షరాస్యులని, అందువల్ల మనం చెప్పేది వినడానికి ఇష్టపడతారని తరచుగా చెబుతారు, కానీ అక్కడ కూడా వ్యతిరేకత ఉంది. ముఅల్లిమ్ రాళ్ల నుండి తనను తాను రక్షించుకున్నాడు మరియు ఇతరులకు బోధించడం కొనసాగించాడు, వారు అతని సహనం మరియు ఓర్పుకు చాలా ముగ్ధులయ్యారు. దీంతో మసీదు నుంచి బయటకు వెళ్లిన కొందరు మళ్లీ లోపలికి వచ్చి ఆయన చెప్పేది వినడం ప్రారంభించారు. జమాఅత్ గురించి ప్రశ్నలు అడిగారు, ఆరోపణలు లేవనెత్తారు మరియు అనేక ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఆ క్రమంలో నోటికి వచ్చినట్లుగా మాట్లాడే ఒక కొంటె యువకుడు ఇలా అన్నాడు: " ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాకు వెళ్ళి హజ్ చేశారు. కాని మీరు లండన్ వెళ్ళి హజ్ చేస్తారు. "అందుకు ముఅల్లిమ్ అతనితో ఇలా అన్నాడు: " ప్రవక్త (స) గారు ఎన్నిసార్లు హజ్ చేసారో చెప్పండి?" దీనిపై ఆ యువకుడు ఇలా అన్నాడు: "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పుట్టినప్పటి నుండి ప్రతి సంవత్సరం హజ్ చేశారు." అప్పుడు మన ముఅల్లిమ్ ఇలా అన్నారు: " మహా ప్రవక్త (స) ఒక్కసారి మాత్రమే హజ్ చేసారు." మసీదులో కూర్చున్న ఇమామ్ మరియు పెద్దలు యువకుడిని మందలించారు పైగా అతను కేవలం గందరగోళాన్ని సృష్టిస్తున్నాడని హెచ్చరించారు. అందువలన ఈ తుంటరి వ్యక్తులు సిగ్గుపడి వెళ్లిపోయారు. తరువాత, మసీదు ఇమామ్ జమాఅత్ ప్రతినిధి బృందాన్ని ఇంటికి తీసుకువెళ్లారు, అక్కడ ఇద్దరు ఇమామ్‌లు మరియు మరికొందరు వ్యక్తులు కూడా ఉన్నారు. అలాగే, 40-42 మంది వ్యక్తులు అహ్మదీయ సంఘం యొక్క తబ్లీగ్ ద్వారా సానుకూలంగా ప్రభావితమయ్యారు మరియు బైఅత్ చేసారు మరియు అక్కడ కూడా ఒక కొత్త జమాఅత్ స్థాపించబడింది.

గని బసావుకు చెందిన ఇమామ్ తమానే ఇలా అన్నాడు, "అహ్మదీయ్య జమాఅత్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఖురాన్ లేదా హదీసులను అంగీకరించదని ఈ రోజు వరకు మాకు చెప్పబడింది. అయితే, ఈ రోజు మేము జల్సా కార్యక్రమాన్ని చూశాము. మరల అతను ఇలా అన్నాడు, "ఈ జల్సా యొక్క శుభముల వలన మేము ఖలీఫాను చూశాము. వారి ప్రసంగాలను విన్నాము. వారు సర్వశక్తిమంతుడైన అల్లాహ్, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం, ఖురాన్ మరియు హదీసుల నుండి పూర్తిగా మార్గదర్శకత్వం అందించారు. మరల ఇలా అన్నాడు. జమాఅత్‌పై తప్పుడు ప్రచారం జరుగుతోందని మరియు దైవిక జమాఅత్‌లపైనే ఎప్పుడూ తప్పుడు ప్రచారం జరుగుతుందని నేను ఈ రోజు తెలుసుకున్నాను.

ఆ మసీదుకు చెందిన ఇమామ్ ఇలా అన్నాడు, "ఈ రోజు, నేను అహ్మదీయత్ లోకి ప్రవేశిస్తాను మరియు నా ప్రజలందరికీ జమాఅత్ యొక్క సందేశాన్ని బోధిస్తాను." అల్లా దయతో, అతను తబ్లీగ్ చేస్తున్నాడు మరియు కొత్త స్థానిక జమాఅత్‌లు స్థాపించబడుతున్నాయి....

వ్యతిరేకత ఉన్నప్పటికీ సర్వశక్తిమంతుడైన అల్లా మనకు ఎలా మద్దతు ఇస్తాడో గురించి లైబీరియా యొక్క అమీర్ ఇలా వ్రాశాడు, "రెండు సంవత్సరాల క్రితం, నింబా కౌంటీలోని గనాగ్లే పట్టణంలోని కొంతమంది వ్యక్తులు అహ్మదీయత్‌లోకి ప్రవేశించారు. అంతకు ముందు వారు క్రైస్తవులు లేదా నాస్తికులు. వారు బైఅత్ చేసిన తర్వాత, ఈ వ్యక్తులకు నైతిక శిక్షణ మరియు ప్రార్థన కోసం ఒక వ్యక్తి యొక్క ఇంటి వరండాలో ఏర్పాట్లు చేయబడ్డాయి. ఒక రోజు, ప్రార్థన పూర్తయిన తర్వాత, స్థానిక మిషనరీ ముర్తాజా సాహిబ్ మసీదు నిర్మించడానికి సర్వశక్తిమంతుడైన అల్లా వారికి తగిన స్థలాన్ని మంజూరు చేయమని ప్రార్థించమని ప్రజలను ప్రోత్సహించాడు. ఈ ప్రాంతం క్రైస్తవ మతం మరియు నాస్తికుల కేంద్రంగా ఉంది మరియు వారు ముస్లింలను సానుకూల దృష్టిలో చూడరు, కాబట్టి, మసీదు నిర్మించడానికి భూమిని సేకరించడం చాలా కష్టంగా ఉంది. మిష్నరీ గారు ఇంకా మస్జిద్‌ను గురించి మాట్లాడుతుండగానే, అక్కడ కూర్చొని ఉన్నటు వంటి నాస్తికుడైన మరియు దైవ ఉనికిపై ఎలాంటి నమ్మకం లేని మిస్టర్ డాన్ అనే వ్యక్తి లేచి నిలబడి ఇలా అన్నాడు, 'మన గ్రామానికి మిషనరీ వచ్చినప్పటి నుండి, నేను అతనిని చూశాను. చాలా మంచివాడు, నీతిమంతుడు. అతను అందరినీ కలుస్తాడు మరియు ఒకే పళ్ళెములో తింటాడు. వాస్తవానికి నేను దేవున్ని నమ్మను, పైగా మధ్యంను సేవిస్తాను. అయినా కూడ నా వద్దకు వచ్చి కూర్చుంటాడు. మంచిచెడులను గూర్చి అడుగు తుంటాడు. ఇలాంటి మంచి వాడిని నేను ఇంతకు ముందు ఎన్నడు చూడలేదు.

ఆపై మరల ఇలా అన్నాడు. నేను నా ఇంటిని నిర్మించాలనుకున్నాను, కానీ ఈ రోజు నేను ఈ స్థలాన్ని మసీదు నిర్మాణానికి విరాళంగా ఇస్తున్నాను.'

కొన్ని రోజుల తరువాత, అతను కూడా బైఅత్ చేసాడు, పూర్తిగా మద్యపానాన్ని విడిచిపెట్టాడు, విప్లవాత్మక మార్పును చేపట్టాడు మరియు కొనసాగించాడు. స్వచ్ఛతలో పురోగతి సాధించాడు. అతను స్వచ్ఛతలో ఎంత ఉన్నత స్థాయికి చేరుకున్నాడనగా, అతను పూర్తిగా మారిపోయాడని ప్రజలు విశ్వసించారు. అక్కడ మసీదు నిర్మాణం ప్రారంభమైంది, మసీదు నిర్మాణానికి అనుమతి ఇవ్వవద్దని ప్రజలు అధినేతకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ, మిష్టర్ డహాన్ గారు చాలా ధైర్యంతో ఇలా అన్నాడు, 'నేను మసీదు కోసం భూమిని ఇచ్చాను, అది ఇక్కడే నిర్మించబడుతుంది.' ఆ విధంగా, మసీదు నిర్మాణం పూర్తయింది మరియు ఆ ప్రాంతంలో అదే మొదటి మసీదు. దానికి మస్జిద్ నూర్ అని పేరు పెట్టారు. ఈ విధంగా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయతో, ముస్లిమేతరులు మరియు దేవుణ్ణి విశ్వసించని నాస్తికులు కూడా దేవుని ఉనికిలో నిశ్చయతను పొందడమే కాకుండా, ఇస్లాంను నిజమైన మతంగా అంగీకరిస్తున్నారు.

| అహ్‌దీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

**దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

| అహ్‌దీస్ బోధనలు | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణవేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

**దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Mahboobnagar, (Telangana)***

బురుండి నగరంలో నయానజ్లక్ అనే ప్రాంతం ఉన్నది. ఇతర ముస్లింలు కూడా అక్కడ నివసిస్తున్నందున జమాఅత్ చాలా వ్యతిరేకతను ఎదుర్కొంటుంది మరియు సున్నీ మసీదు యొక్క ఇమామ్ జమాఅత్ యొక్క మసీదును మూసివేయడానికి అన్ని ప్రయత్నాలు చేశాడు. ప్రభుత్వ అధికారులతో సమావేశానికి ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. మన ముఅల్లిమ్, హంజా ఎండోవిమాన, ఆ ఇమామ్‌ని ప్రశ్నోత్తరాల సెషన్‌కు పిలిచారు. ఈ సెషన్‌లో జీసస్ మరణం అనే అంశంపై చర్చించారు. ఖురాన్ ఆధారాల ద్వారా ముఅల్లిమ్ జీసస్ మరణాన్ని నిరూపించినప్పుడు, ఈ స్వయం ప్రకటిత పండితుడు సమాధానం చెప్పలేక పోయాడు. ఫలితముగా, అతను ముఅల్లిమ్‌తో పోరాడటం ప్రారంభించాడు మరియు జమాఅత్‌పై అవిశ్వాస శాసనాన్ని జారీ చేశాడు. ఆ తర్వాత, ఒక క్రైస్తవుడు లేచి నిలబడి జమాఅత్ యొక్క వైఖరికి మద్దతు ఇచ్చాడు, అహ్మదీయ జమాఅత్ నిజంగా ముస్లిం అని ఆ ఇమాంకు స్పష్టం చేశాడు. మీ ఇస్లాం బోధనలు మాకు అర్థం కావడం లేదని, కాని అహ్మదీయ జమాఅత్ యొక్క భావనలు అర్థం చేసుకోవడం సులభమని చెప్పాడు. మరోవైపు, వారి మసీదులో ఆ మతపెద్దల మధ్య వాగ్వాదం చెలరేగింది. కావున ఈ వ్యవహారంలో ప్రభుత్వం జోక్యం చేసుకుంది. అలా వారి మస్జిద్‌ను మూడు నెలల పాటు మూసివేసింది. మన మస్జిద్‌ను మూసివేయించాలని భావించిన వారి మస్జిద్‌యే మూసివేయబడింది.

తంజానియాలోని దారుస్ సలామ్‌లో ఉన్న ఒక ముఅల్లిమ్ గారు ఇలా వ్రాసారు. తాను ఒక ప్రాంతంలో కరపత్రాలు పంచడానికి వెళ్లానని చెప్పాడు. అతను జమాఅత్ పుస్తకాలను కూడా విక్రయిస్తాడు, దీని ద్వారా తబ్లీగ్ పరిచయాలు ఏర్పడతాయి. అతను ఇలా చెప్పాడు, “ఒక రోజు, నాకు 30 కిలోమీటర్ల దూరంలో నివసించే అహ్మదీయేతర వ్యక్తి నుండి నాకు ఫోన్ కాల్ వచ్చింది, అతను పవిత్ర ఖురాన్ యొక్క స్వాహిలి అనువాదాన్ని కొనుగోలు చేయాలనుకుంటున్నాడు.” ముఅల్లిమ్ అతనికి సమీపంలోని ప్రాంతంలో ఖురాన్ దొరుకుతుందని చెప్పాడు. అయితే, ఆ వ్యక్తి ఇలా సమాధానమిచ్చాడు, “నాకు జమాఅత్ యొక్క అనువాదం మరియు వివరణ చాలా నచ్చింది. ఇతరులు కూడా దీనిని అనువదించారు, అయినప్పటికీ, జమాఅత్ దానిని అనువదించిన విధానం నాకు చాలా నచ్చింది. ఇది తార్కికంగా అర్థవంతంగా ఉంటుంది, కనుక దానిని నేను పొందాలనుకుంటున్నాను.”

మాలిలోని మిషనరీ బిలాల్ సాహిబ్ ఇలా వ్రాసాడు, “అహ్మదీయ సమాజం ఖురాన్ ప్రదర్శనను నిర్వహించే గౌరవాన్ని పొందింది. ఒక విద్యార్థి స్టాల్‌కి వచ్చాడు. అతనికి ఖురాన్‌కు ఫ్రెంచ్ అనువాదంను పరిచయం చేయడం జరిగింది. ప్రస్తుతం ఉన్నటు వంటి అనువాదాలలో జమాఅత్ చేసిన ఫ్రెంచ్ అనువాదం చాలా ఉత్తమమైనది అని అతనికి తెలియజేయబడింది. దీనిపై, ఈ యువకుడు తన ఇంట్లో ఫ్రెంచ్ అనువాదం కాపీ ఇప్పటికే ఉందని, అది జమాఅత్ చేసిన అనువాదం కంటే దాని కంటే మెరుగైనదని చెప్పాడు. ఏది ఏమైనా ఇంటికి వెళ్లి ఖురాన్ తెచ్చాడు. ఆ తర్వాత అతను ఒక గంటకు పైగా వెచ్చించి అహ్మదీయేతరుల అనువాదం కంటే మనదే గొప్పగా ఉన్నదని తెలిపాడు. అతను రెండు అనువాదాలను పోల్చడం కొనసాగించాడు. మొత్తానికి అతను న్యాయబద్ధ స్వభావం గలవాడు కావున జమాఅత్ అనువాదం చాలా గొప్పగా ఉన్నదని తప్పకుండా అంగీకరించాడు. నిజానికి మన అనువాదం ద్వారా ఖురాన్‌ను అర్థం చేసుకోవడం చాలా సులభం. అతను తనతో తీసుకెళ్లడానికి మన అనువాదపు ఖురాన్ కాపీని కొన్నాడు.

జమాఅత్ యొక్క బోధనలు మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి సాహిత్యం కారణంగా, పవిత్రమైన స్వభావం గల ముస్లింలలో ఇస్లాం యొక్క నిజమైన బోధనల జ్ఞానం మరియు సర్వశక్తిమంతుడైన అల్లాపై విశ్వాసం ఎలా పెరుగుతుందనే దాని గురించి ఒక సంఘటన ఉంది. జోర్హాట్ బుక్ ఫెయిర్‌లో, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయిన జలిమాస్ అనే పెద్దమనిషి జమాఅత్ స్టాల్‌కి వచ్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి చిత్రపటమును మరియు జమాఅత్ యొక్క సాహిత్యంను చూడటం ప్రారంభించాడు. కొద్దిసేపటి తర్వాత, జలిమాస్ గారు డ్యూటీలో ఉన్న మన మిషనరీతో మాట్లాడటం ప్రారంభించాడు, అతని కళ్ళలో కన్నీళ్లు ఉన్నాయి. అతను ఇలా అన్నాడు: “ఈ రోజు, నేను ఒక ముస్లింగా మీ ముందు నిలబడగలిగితే, అది అహ్మదీయ సమాజం వల్ల మాత్రమే. అహ్మదీయ జమాఅత్ నాకు గొప్ప సహాయాన్ని అందించింది. మీరు అహ్మదీయులా? జమాఅత్ మీపై ఎలాంటి ఉపకారం చేసింది? అని అడుగగా, అతను ఇలా జవాబిచ్చాడు: “నేను అహ్మదీని కాదు, కానీ నేను మతానికి దూరంగా ఉండి నాస్తికుడిని అయ్యాను. అయితే, మా ఇంట్లో హజ్రత్ మీర్జా గులాం అహ్మద్ ఖాదియానీ రచించిన అహ్మదీయ సమాజానికి చెందిన కొన్ని పాత పుస్తకాలు మా నాన్న దగ్గర ఉన్నాయి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు రచించిన పుస్తకాలు అవి. నేను ఆపుస్తకాలను అధ్యాయనం చేశాను. ఆయా పుస్తకాలలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఉనికికి రుజువులను అందించారు. ఆ రుజువులు నా కళ్ళు తెరిచి నన్ను ఆశ్చర్యపరిచాయి.. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఉనికి గురించి నాకు నమ్మకం కలిగింది.”ఈ విధంగా, నాస్తికులుగా మారిన వ్యక్తులు కూడా జమాఅత్ యొక్క సాహిత్యం కారణంగా వారి విశ్వాసంపై మళ్లీ విశ్వాసాన్ని పొందగలుగుతారు. అతను ఇంకా ఇలా అన్నాడు: “నేను ఇప్పుడు అహ్మదీయ జమాఅత్ యొక్క వెబ్‌సైట్‌ను క్రమం తప్పకుండా అధ్యయనం చేస్తున్నాను. ఇస్లాం మతానికి అనుకూలంగా అహ్మదీయ జమాఅత్ సమర్పించిన వాదనలు నా విశ్వాసాన్ని బలోపేతం చేశాయి మరియు నా జ్ఞానాన్ని కూడా పెంచుతున్నాయి. అహ్మదీయ జమాఅత్ వల్లనే నేను ఈ రోజు ముస్లింని అయ్యాను.”

ఒక జర్మనీ మహిళ ఇలా తెలిపింది. జమాఅత్ యొక్క సాహిత్యం మరియు ఖుర్ఆన్ యొక్క ప్రదర్శనలను నిర్వహించారు. ఆ ప్రదర్శనలో ఇస్లాంను గూర్చి ఖుర్ఆన్ యొక్క వివిధ సూక్తులు మరియు అహాదీస్‌ల వెలుగులో పేర్కొనడం జరిగింది. ఇస్లాం మతం తీవ్రవాద మతం కాదని ఈ సూచనలు హైలైట్ చేశాయి. ఈ మహిళ ఇలా చెప్పింది: “మీ జమాఅత్ ఇస్లాం బోధనలను మాకు సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించింది. మనం ఇస్లాంను లేదా ఖురాన్‌ను ఎందుకు వ్యతిరేకించాలో నాకు ఎటువంటి కారణం కనిపించడం లేదు.”

పవిత్ర ఖురాన్ మరియు ఇస్లామిక్ బోధనలతో కూడిన సాహిత్యం యొక్క ప్రచారం ప్రజలను ఎలా ప్రభావితం చేస్తుంది? దీనికి సంబంధించి మరో సంఘటనను మీ ముందుంచుతాను. “గోలాఘాట్ బుక్ ఫెయిర్‌లో షబానా యాస్మీన్ అనే ముస్లిం ప్రొఫెసర్ మా స్టాల్ చూడటానికి వచ్చారు. (ఈ రిపోర్ట్ పంపుతున్న వ్యక్తి అంటున్నారు) మా స్టాల్ చూడగానే చాలా సంతోషించింది. ఆమె పవిత్ర ఖురాన్ యొక్క అస్సామీ అనువాదాన్ని (ఈ ప్రదర్శన అస్సాంలో జరుగుతోంది) తీసుకొని తన తోటి ప్రొఫెసర్‌తో ఇలా అన్నది: ‘ఈ రోజు నా కల నిజమైంది. చాలా కాలంగా, నేను పవిత్ర ఖురాన్ యొక్క అస్సామీ అనువాదం కోసం వెతుకుతున్నాను. నా గురువు గారు నన్ను లెక్కలేనన్ని సందర్భాలలో పవిత్ర ఖురాన్ యొక్క అస్సామీ అనువాదం కోసం అడిగారు. కానీ నా దగ్గర అది లేకపోవడంతో నేను వారికి ఖుర్ఆన్‌ను అందించలేకపోయాను. ఇది నాకు చాలా బాధ కలిగించింది మరియు నేను ఒక ముస్లిం అయినందుకు చింతించే దానిని. నా గురువుగారు మరణించిన తరువాత, ఈ రోజు చివరకు నాకు ఒక ఖుర్ఆన్ లభించింది. దీనికి వేల రూపాయలు ఖర్చయినా నేను కొనేదానిని.”

ముస్లింలకు పవిత్ర ఖురాన్ మరియు ఇతర ఇస్లామిక్ పుస్తకాలు అందుబాటులో లేని సుదూర ప్రాంతాలలో కూడా అహ్మదీయ సమాజం పుస్తక ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా వారి ఆధ్యాత్మిక మరియు మతపరమైన అవసరాలను తీర్చుకోగలిగింది. ఇది కేవలం అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహం మాత్రమే.

ధేమాజీ బుక్ ఫెయిర్ సమయంలో, బంతి దోవరస్ బోగగోహయన్ అనే మహిళ వచ్చింది. ఆమె ప్రస్తుతం శివుని కోసం ఒక ఆలయాన్ని నిర్మిస్తోంది మరియు తన విశ్వాసాన్ని ప్రచారం చేస్తోంది – ఆమె హిందువు. మా స్టాల్

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | “అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్లె ఆందోళన కూడ దూరం కాదు. ” (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*




EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 10. Thursday, 02 OCT 2025, Issue No - 40

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

చూడగానే, చాలా తక్కువ మంది ముస్లింలు ఉన్న ప్రాంతంలో ఇస్లామిక్ బుక్ స్టాల్ ఉందని ఆశ్చర్యపోయింది. ఆమె మా స్టాల్‌కి వచ్చి చర్చ ప్రారంభించింది. ఆమె చాలా సంతోషంగా మరియు సంతృప్తిగా తిరిగి వెళ్ళిపోయింది. మరుసటి రోజు, ఆమె మళ్ళీ స్టాల్‌ని సందర్శించి, స్టాల్‌లోని అందరికీ పండ్లు తెచ్చింది. పవిత్ర ఖురాన్ చూడటం ఆమెకు చాలా సంతోషాన్నిచ్చింది. ఆమె ఖురాన్ కొనుగోలు చేస్తూ, "ఈరోజు మీరు నా జీవిత కలను నెరవేర్చారు' అని చెప్పింది. ఆమె పవిత్ర ఖురాన్‌ను కొని తన ఛాతీకి అంటిపట్టుకుంది. దాంతో ఆమె ఫోటో కూడా తీశారు.

తూర్పు ఐరోపా దేశమైన చెక్ రిపబ్లిక్‌కు చెందిన మిషనరీ ఇలా వ్రాసాడు. ఒక యువకుడు మా స్టాల్‌కి వచ్చి ఇలా అన్నాడు: "నేను దేవుడు ఉన్నాడని నిర్ధారణకు వచ్చాను, కానీ ఏ మతం నన్ను దేవుని వద్దకు తీసుకువెళుతుందో నాకు తెలియదు. కొన్ని సంవత్సరాలుగా, నేను వివిధ మతాలను అధ్యయనం చేస్తున్నాను, కానీ నా హృదయానికి మరియు మనస్సుకు సంతృప్తి కలిగించే విధంగా ప్రతిదానికీ అహ్మదీయ జమాఅత్ మాత్రమే సమాధానాలను అందిస్తుంది అనే నిర్ణయానికి వచ్చాను. నేను ఇక్కడ ఆధ్యాత్మిక భావాన్ని అనుభవిస్తున్నాను.

గని బసావు నుండి ఒక మిషనరీ ఇలా వ్రాశాడు, "గత డిసెంబర్‌లో మేము కేప్ వెర్డే ద్వీపాన్ని సందర్శించాము. ఈ సందర్శన సమయంలో, జమాఅత్ సందేశాన్ని మరింత వేగంగా వ్యాప్తి చేయడంలో సహాయపడే రేడియో ప్రోగ్రామ్‌ను మన జమాఅత్ కలిగి ఉండటం చాలా అవసరం అని అనిపించింది. ఈ ప్రయత్నంలో అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ, జమాఆత్ అక్కడ నమోదు చేయబడలేదు, దీని అర్థం మేము రేడియో కార్యక్రమాన్ని నిర్వహించలేకపోయాము. సందర్శనను పూర్తి చేసిన తర్వాత, గని–బిసావులో పెద్ద సంఖ్యలో కరపత్రాలు ముద్రించి కేప్ వెర్డెకు పంపబడ్డాయని, అక్కడ అవి విస్తృతంగా పంపిణీ చేయబడిందని అతను చెప్పాడు. అతను ఇలా అంటాడు, "కరపత్రాన్ని చదివిన తర్వాత, ఒక వ్యక్తి జమాఅత్ మిషన్ హౌస్‌కి కాల్ చేసి, జమాఅత్‌ను గురించి మరింత సమాచారం పొందాలనుకుంటున్నానని చెప్పాడు, కాబట్టి ఒక సమావేశం ఏర్పాటు చేయబడింది. జమాఅత్‌ను గురించి అతనికి సమాచారం అందించబడింది, ఆపై అతను ఇలా అన్నాడు, 'మీ జమాఆత్ బోధనలను మీరు రేడియోలో ఎందుకు పంచుకోకూడదు?' మేము ప్రయత్నిస్తున్నామని మేము అతనికి చెప్పాము, అయినప్పటికీ మేము రేడియో ప్రోగ్రామ్‌ను సురక్షితం చేయలేకపోయాము. దీనిపై, తనకు సొంత రేడియో స్టేషన్ ఉందని, తానే డైరెక్టర్ అని చెప్పాడు. మీరు మా రేడియోలో మీ కార్యక్రమాలను ప్రసారం చేయవచ్చును. జమాఅత్ సందేశాన్ని వాప్తి చేయవచ్చును అని అన్నాడు. ఈ విధంగా, సర్వశక్తిమంతుడైన అల్లా ఒక కొత్త మార్గాన్ని తెరిచాడు.

మాలి నుండి ఒక మిషనరీ ఇలా వ్రాశాడు, "కొలికోరో ప్రాంతంలోని ఒక గ్రామానికి చెందిన అహ్మద్ టూరే, జల్సా సలానా మాలికి వచ్చి, మాలిలో, నమాజ్‌లకు మరియు ఇస్లాం ప్రాథమిక సూత్రాలకు పెద్దగా ప్రాముఖ్యత ఇవ్వని ఒక శాఖ ఉందని చెప్పాడు. " ఈ శాఖ నమాజ్‌లకు మరియు ఇస్లాం ప్రాథమిక సూత్రాలకు ప్రాముఖ్యత ఇవ్వదు, అయినప్పటికీ వారు తమను తాము ముస్లింలుగా పిలుచుకుంటారు, అయితే వారి ప్రకారం అహ్మదీలు ముస్లింలు కాదు. అతను ఇలా అన్నాడు, "అతను ఆ వర్గానికి చెందినవాడు, కానీ అతని హృదయం సంతృప్తి చెందలేదు. (అతను స్వచ్ఛమైన స్వభావం కలవాడు మరియు ఇస్లాం మరియు విశ్వాసం యొక్క మూలస్తంభాలు లేదా ప్రార్థన అవసరం లేదని వారు చెబుతున్నప్పటికీ, అతని హృదయం దీనితో సంతృప్తి చెందలేదని వ్యక్తం చేశాడు). ఒక రోజు, అతను రేడియో వింటున్నాడు మరియు అది జమాఅత్ యొక్క రేడియో కార్యక్రమం, దీనిలో ప్రార్థన యొక్క సరైన పద్ధతి బోధించబడుతోంది. అతను దీన్ని చాలా శ్రద్ధగా విన్నాడు, ఆ తర్వాత అతను జమాఅత్ యొక్క రేడియో ప్రోగ్రామ్‌ను నిరంతరం వినేవాడు, ఈ వ్యక్తులు నిజమైన ముస్లింలు అని అతనిలో నిశ్చయతను పెంచుకున్నారు. అయితే, అతని గ్రామంలోని ప్రజలు ఇస్లామిక్ పండితులందరూ తమను ఇస్లాం మతం నుండి బహిష్కరించారని చెప్పారు. అతను ఇలా అంటాడు, 'ఇక్కడ ప్రజలు ప్రార్థనలు మరియు తహజ్జుద్ ప్రార్థనలు చేయడం చూసినప్పుడు, నా హృదయంలో సంతృప్తి అనిపించింది. నాకు మతం గురించి పెద్దగా తెలియదు, కానీ ఇస్లాం గురించి నాకు తెలిసినదేదైనా, నేను ఇక్కడ నా కళ్లతో చూశాను మరియు నేను అహ్మదీయత్‌లో ప్రవేశించాలనుకుంటున్నాను.

మైక్రోనేషియాలోని మిషనరీ సెర్జీల్ సాహిబ్ ఇలా అంటున్నాడు, "కొంత కాలం క్రితం సైమన్ గిడాన్ అనే వ్యక్తి పవిత్ర ఖురాన్‌ను కోసం నన్ను సంప్రదించాడు. ఆ తర్వాత కొంత సమయం గడిచిపోయింది, ఆ తర్వాత అనుకోకుండా వచ్చి నన్ను కలవాలని కోరుకుంటున్నట్లు అతని నుంచి మెసేజ్ వచ్చింది. అతను మసీదు వద్దకు వచ్చినప్పుడు, అతను తన జీవితమంతా మరియు చాలా వివరంగా బైబిల్ చదివానని, అయితే అతను ప్రయత్నించినప్పటికీ, దాని బోధనలు తనకు సరిపోలేదని మరియు అతను ఏమీ అర్థం చేసుకోలేకపోయానని చెప్పాడు. కానీ అతను పవిత్ర ఖురాన్ చదవడం ప్రారంభించినప్పుడు, ప్రతి పదం అతని హృదయంలోకి ప్రవేశించినట్లు అనిపించింది. అతను తన జీవితాంతం తప్పు చేయడం మరియు పవిత్ర ఖురాన్ బోధనలకు దూరంగా ఉండడం ఎలా సాధ్యమని అతను ఆశ్చర్యపోయాడు. దీని తరువాత, అతను తన తల్లి వద్దకు వెళ్లి ఇస్లాం మతంలోకి ప్రవేశించడానికి మసీదుకు వెళ్తున్నానని చెప్పాడు. అతని బంధువులు కూడా అక్కడే ఉండడంతో తప్పు చేస్తున్నాడంటూ మందలించారు. దీనిపై, అతను ఇలా సమాధానమిచ్చాడు, 'మీకు నచ్చినది మీరు చేయగలరు, కానీ నేను ఇప్పటికే మనస్ఫూర్తిగా ముస్లింను అయినాను. మరల ఇలా తెలిపారు. సాయిమన్ గారు నాతో ఈ విషయాన్ని తెల్పుచున్నప్పుడు వారి కన్నుల నిండ కన్నీరు ఉన్నది. వారు జమాఅత్‌లో ప్రవేశించడమే కాకుండా, ఇప్పుడు జమాఅత్ సందేశాన్ని ధైర్యంగా ప్రచారం చేస్తున్నాడు.

అహ్మదీయ జమాఅత్ ద్వారా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్వచ్ఛమైన ఆత్మలు ఇస్లాం లోకి ప్రవేశిస్తున్నారు. స్పెయిన్‌లోని అమీర్ సాహెబ్ ఇలా వ్రాశాడు, "చాలా పరిశోధన చేసిన తర్వాత, ఫ్రాన్సిస్కో ఖైసోస్ అనే స్పానిష్ వ్యక్తి జనవరి 2023లో ముస్లిం అయ్యాడు. అతను ఇస్లాంను నిజమైన మతంగా అంగీకరించాడు, అయితే ముస్లింలలో ఐక్యత లేకపోవడం గురించి ఆలోచించాడు. హజ్రత్ అలీ రజి యుగం తర్వాత, ముస్లింలు ఏకం కాలేకపోయారని అతను భావించాడు (అతను కొంత ఇస్లామిక్ చరిత్రను అధ్యయనం చేసాడు), మరియు ఇప్పుడు ముస్లింలు ఖిలాఫత్ వ్యవస్థలో మాత్రమే ఐక్యంగా ఉండగలరని అతను భావించాడు. కాని అలాంటి ఖిలాఫత్ వ్యవస్థను ఎక్కడ వెదకాలి? అని ఆలోచించాడు. మార్చి 2023లో, అతనికి తారిఖ్ సాహిబ్ అనే అహ్మదీతో పరిచయం ఏర్పడింది, అతను అహ్మదీయత్ గురించి పరిశోధన చేయమని సూచించాడు. అందుకే, అతను మూడు నెలల పాటు అహ్మదీయత్ గురించి పరిశోధించాడు, మరియు సంతృప్తి చెందిన తర్వాత, అతను బైఅత్ చేసాడు మరియు అతను ఇప్పుడు క్రమం తప్పకుండా శుక్రవారం ప్రార్థనలు మరియు ఇతర కార్యక్రమాలకు హాజరవుతున్నాడు.

క్రోమోవ్ తుర్ఘన్ తజికిస్థాన్‌కు చెందినవాడు మరియు ప్రస్తుతం రోజుల్లో కిర్గిజ్‌స్థాన్‌లో నివసిస్తున్నాడు. అతను ఇలా తెలిపాడు, "నేను ఇక్కడ కష్గర్‌లో పని చేస్తున్నాను మరియు నేను పనిచేసే చోట కొంతమంది అహ్మదీలు కూడా ఉన్నారు (అప్పుడు అతను వారిలో కొందరికి పేరు చెప్పాడు). నేను వారితో జమాఅత్‌ను గురించి సుమారు మూడు సంవత్సరాలు చర్చించాను, ఆ తర్వాత అహ్మదీయత్ నిజమైన ఇస్లాం అని, హజ్రత్ మసీహ్ మౌవూద్‌యే ఇమామ్ మహదీ అని మరియు జీసస్ మరణించాడని నేను నమ్మినాను. అందుకే, నేను బైఅత్ చేసి, అహ్మదీయ సంఘంలోకి ప్రవేశించాను. "దయచేసి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నాకు ఇస్లాం ధర్మం కోసం సేవ చేసే సామర్థ్యాన్ని ప్రసాదించాలని, నన్ను నీతిమంతుడిగా మార్చాలని మరియు బైఅత్ యొక్క పది షరతుల ప్రకారం పనిచేయడానికి నన్ను అనుమతించాలని దయచేసి ప్రార్థించండి" అని అతను ప్రార్థనలను అభ్యర్థించాడు.

అల్లాహ్ తాలా అహ్మదియ్యత్‌ను అర్థం చేసుకోను శక్తిని ప్రజలందరికి అందించుగాకా!. మరియు అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యమును కల్పించుగాకా!.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz